ఎన్నికల గుర్తుల డిజైన్ల ప్రకారం
బుట్టు కత్తిరింపులు
నెల్లూరులో విచిత్ర ప్రచార పద్ధతులు

నెల్లూరు, ఫిబ్రవరి 18: నెల్లూరులో ఎన్నికల ప్రచార పద్ధతులు చాలా విచిత్రంగా ఆశ్చర్యకరంగా సాగుతున్నవి. కమ్యూనిస్టు పార్టీవారు రిక్షా వాలాలను వేరదీసి "కత్తి- కొడవలి" డిజైనువచ్చేట్లుగా జుట్టువాళ్ళకు కత్తిరింపచేసి ఊరేగిస్తున్నారు. అలాగే మరో స్వతంత్ర అభ్యర్థి తన నూర్యుని గుర్తు డిజైను ప్రకారం జుట్టు కువరం చేయించి రిక్షా వాలాలను ఊరేగిస్తున్నాడట.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

ప్లాటు వేలం అమ్మకం
మహారాజ్‌గంజ్ బజారస్తాలో పేట్ రాధాకిషన్ మోతీలాల్ ఇంటికి ఎదుటగల 15) చదరపు గజముల ప్లాటును 20-2-1962 సా॥ 4-0 గం॥ తువివేలం చేయంది స్వాధీనము చేయబడును. దీనిలో 5 అంతస్తులతో 5షాపులు కట్టుటకువీలగును. వివరాలకు.
కమల్ & కంపెని
ఆక్షనీర్ అండ్ కమీషన్ ఏజంట్స్
లోప్‌ఖాన, గోషామహల్.
(B. A. P)

101785

సంపుటి 15 సంచిక: 48 | హైదరాబాద్ సోమవారం 19-2-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

జాతీయసమైక్యతకై మతశక్తుల నిరాకరణకు ఇది తరుణం

ఆంధ్రప్రదేశ్‌లో నేడే పోలింగ్ ప్రారంభం

94 అసెంబ్లీ సీట్లకు 316 మంది, 42 లోకసభ స్థానాలకు 142 గురి పోటీ

బొంబాయి, ఫిబ్రవరి 18

దేశంలోని 210 మిలియన్ ఓటర్లలో యింతవరకు 16 మిలియన్ ఓటర్లకు పైగాఉన్న నియోజక వర్గాలలో నేటివరకు పోలింగు జరిగింది.

పశ్చిమ బెంగాల్‌లో మొన్న ప్రారంభమైనపోలింగు నేడుకూడాకొనసాగింది. మద్రాసులో నిన్న ప్రారంభమైంది. నేడు బీహారులో పోలింగు మొదలైంది.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, మణిపూర్ రాష్ట్రాలయందు రేపు ప్రారంభ మవుతుంది పశ్చిమ బెంగాల్, మద్రాసులందుకూడ రేపు పోలింగు జరుగును.

కాదాపు 61 లక్షల ఓటర్లు ఆంధ్రప్రదేశ్‌లో నున్నారు. రేపు 94 శాసనసభ నియోజకవర్గాలలో పోలింగు జరుగుతుంది. 48 లోకసభాస్థానాలకు గాను 42 లో రేపే పాక్షికంగా పోలింగు ప్రారంభింపబడును. కోయిల్‌కుంట, ఆలూరులందు పశ్చిమదొన్నికపల్లి అతటరేపు శాసనసభకు పోలింగు ఉండదు. 94 శాసన సభాస్థానాలకు 316 గురు 42 పార్లమెంటు స్థానాలకు 142 గురు పోటీలో నున్నారు. లోకసభకు పోటీచేయువారిలో 30 మంది ప్రస్తుత ఎం. పి. లు. అందు 28 మంది కాంగ్రెస్‌వారు, ఇద్దరుకమ్యూనిస్టులు, ఒకరు స్వతంత్రపార్టీ వారు మరొకరు ఇండిపెండెంటు, స్వతంత్ర పార్టీ, ఇండిపెండెంటు అభ్యర్థులు గత యెన్నికలో కాంగ్రెస్ టికెట్ పైనే వెళ్లారు. అందొకరు ప్రొ॥ ఎన్. జి. రంగా, ఇంకొకరు పులి రామస్వామి, కేంద్రమంత్రులు శ్రీయుతులు అహమ్మద్ మొహియుద్దీన్, బి.ఎస్ మూర్తి కె. రఘురామయ్య, బి. గోపాల్ రెడ్డి. లోకసభాధ్యక్షులు శ్రీ అనంతశయనం అయ్యంగార్ మొదటి జట్టులో నున్నారు.

316 గురు అసెంబ్లీ పోటీదార్లలో 68 గురు ప్రస్తుత సభ్యులు. కాంగ్రెస్ అభ్యర్థులు 94 స్థానాలకు పోటీచేయుచున్నారు. ఇందు 48 గురు మధ్యాంతర ఎన్నికలలో వెగ్గిన ఒకమహిళతో సహా ప్రస్తుత సభ్యులు. పోటీలోనున్న 48 గురు కమ్యూనిస్టులలో 5 గురు, 44 గురు స్వతంత్రులలో 4 గురు (గత ఎన్నికలలో యు నైటెడ్ ఫ్రంటునుండి వెగ్గిన వారు), 4గురు రిపబ్లికన్లలో ఒకరు, 100 ఇండిపెండెంట్లలో 5 గురు ప్రస్తుత సభ్యులు, 29 గురు జనసంఘం వారు. నలుగురు సోషలిస్టులు ఒక ప్రజా సోషలిస్టు 316 గురితో నున్నారు.

10 మంది మహిళలలో 6 గురు కాంగ్రెసు, ఇద్దరు జనసంఘ పార్టీల వారు మరో యిద్దరు ఇండిపెండెంట్లు.

చిత్తూరు, కావలి, నెల్లూరు, గుంటూరు, తెనాలి, అమలాపురం, రాజమండ్రి, కడప, అదోని, సికింద్రాబాద్, నల్గొండ లోకసభా నియోజక వర్గాలందు పోటీ కఠినముగా వుంది.

చిత్తూరులో శ్రీ అనంతశయనం అయ్యంగార్ (కాం) తో శ్రీ పి.వి. ఎల్. నారాయణ స్వ) మరొక ఇండిపెండెంటు పోటీచేయుచున్నారు గత ఎన్నికలో పి.వి.ఎల్. ఇండిపెండెంటుగా పోటీచేస్తే శ్రీ అయ్యంగారికి 88,420 ఓట్ల మెజారిటీ లభించియుండెను.

కావలినుండి పోటీ చేయుచున్న శ్రీ బి. గోపాలరెడ్డితో ఆ పక్షం చిన్నాయన శ్రీ బి రామచంద్రారెడ్డి (స్వ) శ్రీ వాగభూషణరావు(ఆ స.) పోటీ చేయుచున్నారు.

తెనాలిలో పోటీ చేయుచున్న ప్రొ॥ రంగాతో యిద్దరు, రాజమండ్రి నుండి పోటీ చేయుచున్న జనసంఘ అభ్యర్థులు శ్రీ అవసరాల రామారావుతో ముగ్గురు పోటీ పడుతున్నారు. కడప, అదోని నుండి శ్రీయుతులు ఎస్. రంగారెడ్డి, ఎన్ శంకరరెడ్డి స్వతంత్రపార్టీ టికెట్లపై పోటీ చేయుచున్నారు. వీరిద్దరు రాష్ట్ర మంత్రివర్గంలోనివారు. నల్గొండనుండి శ్రీ రావి నారాయణ రెడ్డితో కాంగ్రెస్ అభ్యర్థి ఒక్కరే పోటీ చేయుచున్నారు. విజయవాడ నుండి డా॥ కె.ఎల్. రావుతోయిద్దరు పోటీ చేయుచున్నారు- డా॥ రావు ఉద్యోగానికి రాజీనామా యిచ్చి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేస్తున్నారు

శ్రీయుతులు ఎన్. సంజీవరెడ్డి, డి. సంజీవయ్య, పి. సుందరయ్య, కె. వి. రంగారెడ్డి, ఎన్. రామచంద్రారెడ్డి, పి. రంగారెడ్డి, కె. బ్రహ్మానంద రెడ్డి చంద్రమౌళి నియోజకవర్గాలలో రేపే పోలింగ్ జరుగుతుంది.

— —

షోంబేకు అదౌలా ఆహ్వానం

కటాంగాలో విషయమై చర్చలకు

ఎలిజబెత్‌విల్, ఫిబ్రవరి 18

కటాంగాప్రత్యేకతకు స్వస్తిచెప్పేందుకై చర్చించుటకు లియోపాల్డువిల్‌కు రావాల్సిందని కటాంగా ప్రెసిడెంట్ షోంబేకు ఆహ్వాన మందిందని కాంగో వార్తాసంస్థ తెల్పు యిచట ప్రకటించింది. కాంగో కేంద్రప్రధానిఅదౌలా యీ ఆహ్వాన మిచ్చారట. అయితే షోంబే అంగీకరించాడో లేదో ప్రకటనం కాలేదు

సి'బాదు ముస్లిమేతర ఓటర్లకు, హై'బాదు ముస్లిం ఓటర్లకు నగర ప్రముఖుల విజ్ఞప్తి

లోకసభాస్థానాలకు అహ్మద్ మొహియుద్దీన్, మేల్కోటేలను గెలిపించుటకర్తవ్యమని వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 18

మతపాక్షికతావిరహిత శక్తుల్ని మత సామరస్య దృక్పథాన్ని పటిష్ఠం చేసే నిమిత్తం 19 వ తేదీన ఓటింగ్ జరుగగల సికింద్రాబాదు లోకసభ స్థానానికి 25 వ తేదీన ఓటింగ్ జరిగే హైదరాబాదు లోకసభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థులగు అహ్మద్ ముహియుద్దీన్, డా॥ జి. ఎస్. మేల్కోటేలను బలపరిచి ఓటు చేయాల్సిందిగా జంటనగరాల ఓటర్లనూ కోరుతూ నేడు 18 గురు నగర ప్రముఖులు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

కేంద్ర డిప్యూటి మంత్రి అహ్మద్ మొహియుద్దీన్ పోటీ చేస్తున్న సికింద్రాబాదు లోకసభ నియోజక వర్గం యెక్కువగా ముస్లిమేతర ఓటర్లున్న నియోజక వర్గం- డా॥ మేల్కోటే కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచిన హైదరాబాదు లోకసభ నియోజకవర్గంలో ముఖ్యముగా ఎక్కువమంది ముస్లిం ఓటర్లున్నారు- కాగా యీ రెండు లోకసభా స్థానములు విజ్ఞతతో కూడిన నిర్ణయాలు గైకొనడంలో తమ పరిణత బుద్ధిని ఉపయోగించేందుకై సికింద్రాబాదు ప్రాంత ముస్లిమేతర ఓటర్లకు, హైదరాబాదు ప్రాంత ముస్లిం ఓటర్లకు ఒక ధాలెంజివంటిదన్నమాట-

మనప్రజాస్వామ్య జీవితంలోను, మత పక్షపాత విరహిత జీవన పద్ధతిలోను ఇప్పటికే మత ధోరణులు వికృతస్థితిని కల్పించివున్నాయి- అందువల్ల మత పక్షపాత విహారత శక్తుల్ని బలపరచగోరేవారు తిరిగి తలెత్తుతున్న విచ్ఛిన్నకర మతవాద శక్తులకు తగు జవాబు నిచ్చేందుకై ఏక శక్తిగా నిలిచి కాంగ్రెసు అభ్యర్థుల్ని గెలిపించాలి- సికింద్రాబాద్, హైదరాబాదు లోకసభా స్థానాల్ని కాంగ్రెసు గెలుచుకోవడమంటే జాతీయ, మత పక్షపాత రహిత, సమైక్య సమగ్రతాశక్తులు విజయము పొందడమన్నమాటే- కాబట్టి యీ రెండు పార్లమెంటరీ నియోజకవర్గాల ఓటర్లనూ తాము కాంగ్రెసు అభ్యర్థుల్ని గెలిపించడంద్వారా మత పక్షపాత విరహిత శక్తుల్ని గెలిపించాల్సిందిగా కోరుతున్నామని నగర ప్రముఖులు చేసిన సంయుక్త ప్రకటనలో ఉంది-

ఈ సంయుక్త ప్రకటన చేసినవారు వీరు: నవాబ్ వాజిద్ యార్ జంగ్, బారిస్టర్ అక్బరుద్దీన్, రంగాపాదు, ఎ. రామస్వామి, కిర్నాం సత్యనారాయణ, అనంత బుచ్చన్న, అన్నం విశ్వనాథం, అన్నం రామలింగం, వేదప్రకాశ్ దుసాజ్, ఎస్-ఆర్- వెంకటేశం, అతావుల్ రహమాన్, నరేంద్రజీ, వినాయకరావు విద్యాలంకార్ ముకుందదాస్ మలానీ, గోపాలరావు ఎర్రోటే, నవాబ్ నయీద్ జంగ్-

జమయతుల్ ఉలేమా ప్రధాన కార్యదర్శి ప్రకటన

ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థులకే ఓటు నిచ్చి గెలిపించాలని ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని కుమత వర్గాల వారికి ఆలిండియా జమయతుల్ ఉలేమా ప్రధానకార్యదర్శి మౌలానా హాఫీజ్ రహమాన్ (ఎం-పి-) ఒక విజ్ఞప్తి చేశారు- ఆయన ప్రస్తుత కాలా మెమోరియల్ ఆనువ్రతిలో చికిత్స పొందుతూకూడా ఒక విజ్ఞప్తి ప్రకటనను ఇక్కడకు అందచేశారు. ప్రజాశాంతి ద్వారా చేపట్టబడిన మహా కృషి విరాఘాటంగా సాగడానికి కాంగ్రెసునే గెలిపించాలని ముస్లిం, సిక్కు, హిందూ సోదరులందరూ గ్రహించాలని ఆయన కోరారు- ప్రజల మనస్సులలో ప్రవేశిస్తున్న మతవాద విపరీతాన్ని కూకటి వ్రేళ్లతో పెరికివేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు- ప్రజలలో సమైక్యతా భావాన్ని సమకూర్చి వ్రేళ్లోతిరాల్సిన అవశ్యకత వాయన వివరించారు- శేషిపోని చేతకాని వాగ్దానాలు చేయడం తప్ప మరేమీ నిర్వహించలేని వ్రతిపక్షాలతో పోల్చి చూచినప్పుడు కాంగ్రెసుకుగల మహాప్రజ్ఞ పరిపాలనా సామర్థ్యము, దేశ వ్యవహారాల నిర్వహణ దక్షతా వ్రతి వారికీ గ్రహింప వీలవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

దేశం సాధించవలసిఉన్న ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కేవలం కాంగ్రెసు మాత్రమే సాధించగలదని ఆయన ఉద్ఘాటించారు.

సెలవుల్ని గురించిన వివరణ

పోలింగ్ తేదీల్లో ప్రభుత్వం ప్రకటించిన సెలవుల్ని గురించి యీ దిగువ వివరణ నేడు తెలుపబడింది:

పోలింగ్ డ్యూటీమీద పంపబడని ఉద్యోగులు ఉన్న ఆఫీసులన్నీ యథాప్రకారం పనిచేయాలి. ఇతర ఆఫీసులు కూడా వీలున్నట్లయితే కొద్ది మంది ఉద్యోగులతోనైనా పనిచేయాలి. పేపర్లు, హైదరాబాద్ మార్కెటు చేరేళ్ళ మున్నగు అసెంబ్లీ నియోజక వర్గ ప్రాంతాలలో నివసిస్తూ హైదరాబాద్ ఆఫీసులో పనిచేస్తున్న ప్రభుత్వోద్యోగులు పాయంత్రం 5 గంటలకు ఆఫీసులకు రావచ్చు.

— —

'వరద కృష్ణమ్మ' పైడిపాటి కావ్యం

డాక్టర్ కె.ఎల్.రావుకు కృతి సమర్పణ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 18

సుప్రసిద్ధ జాతీయకవి, విజయవాడ ప్రాచ్య విద్యా కళాశాల ఆంధ్రోపన్యాసకులూ అయిన కవి సమ్రాట్ శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి తాము రచించిన "వరదకృష్ణమ్మ" గేయ సంపుటిని ప్రఖ్యాత ఇంజినీరు డాక్టర్ కె. ఎల్. రావుకు మొన్న సాయంత్రం కృష్ణాజిల్లా కైసమిల్లర్ల సంఘం హాలులో జరిగిన సభలో అంకితము చేశారు. సభకు ఆంధ్రప్రదేశ్ శాసనసభా స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతవహించారు.

శ్రీ మల్లాది పదభూషణరావు స్వాగతం చెప్పారు.

డాక్టర్ కె. ఎల్. రావు కవిని మాతన ఖద్దరు శాలువతో సన్మానించారు.

డా॥ రావు కేంద్ర జలవిద్యుత్ కమిషన్ సభ్యుడుగా పదవీ విరమణ చేసిన సందర్భంలో కూడా విజయవాడ పౌరులు అయినను మొన్న సన్మానించారు.

శ్రీ కంటి వరదరాజు డాక్టర్ రావు మీద ప్రశంసా పద్యాలు చదివారు.

శ్రీ కాళేశ్వరరావు డాక్టర్ రావును గురించి మాట్లాడుతూ వారు భారతదేశంలో ప్రముఖమైన ఇంజనీరు అనీ ప్రపంచంలోని గొప్ప ఇంజనీర్లు ఐదు, ఆరుగురిలో ఒకరనీ అన్నారు.

డాక్టర్ కోనేరు మధుసూదనరావు రిటైర్డు ఇంజనీరు శ్రీ పి-వేణుగోపాలరావు, శ్రీ ఉప్పుటూరి రామశాస్త్రి, కెరుకూరి ఆంజయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ బూర్లు శ్రీరామమూర్తి పార్టీ బుర్రకథ చెప్పారు.

'కాంగ్రెసును గెలిపించాలి'

ఇత్తడి, రాగిపారిశ్రామిక సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 18

ఆంధ్రప్రదేశ్ ఇత్తడి, రాగిపారిశ్రామిక కేంద్ర సహకార సొసైటీ కార్యదర్శి ఈవిధంగా తెలియజేస్తున్నారు:

శ్రీపండిత్ జవహర్‌లాల్ నాయకత్వంలో కాంగ్రెసుపార్టీ ఒక్కటే బలవత్తరమైన రాజకీయపార్టీ. కాలాకాలంనుండి రాజకీయ అమరవంతలిగి ఉంది, మంచిని చేయగలిగి, నిజమైన జాతీయతనుపాదించేది కాంగ్రెసుపార్టీ. కావున భారతదేశంలో వివిధసహకార సొసైటీలు, కాంగ్రెసు పార్టీయొక్క ప్రాతినిధిక పారిశ్రామిక విభాగాలతో వీరవారి అభివృద్ధికై తోడ్పడునట్లుగా కృషిచేస్తున్నవి.

సోషలిస్టు విధానంతో ప్రజాస్వామ్య పరిపాలన, అంతర్జాతీయ మన్యలలో భారతదేశపు శాంతియుత ధోరణివల్ల అక్యరాజ్య సమితిలోని ప్రత్యేక గౌరవము కలిగిఉంది. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి రక్షణ కాంగ్రెసు రీతిలోనే ఉన్నది.

సహకారసంఘాలు ఇంకా అభివృద్ధి పొందాలన్నతో కాంగ్రెసు ఇంకా ప్రభుత్వాన్ని నిర్వహించాలి. అప్పుడే పన్నుల తీవివేత, ముడిసరుకుల్ల కోటా పెంచడం, సహకార గృహ నిర్మాణ పథకాలు మరియు సహకార సొసైటీల పనివారలు అభివృద్ధిచెందాలన్నతో కాంగ్రెసుకే మన ఓటు ఇవ్వాలి.

కావున ఇత్తడి, రాగి సహకార సంఘాలు మరియు ఇతర మెటల్ సంఘాలలో పనిచేయుచున్న మనము 25వేల మంది కార్మికులు వారి విలువైన ఓటును కాంగ్రెసువారికే వ్యాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పోర్చుగీసు అసెంబ్లీలోని ముగ్గురు గోవన్ల రాజీనామా

గోవా విముక్తి అనంతరం మాతృదేశానికే సేవచేయడానికి నిర్ణయం

పణాజీ, ఫిబ్రవరి 18

పోర్చుగల్ ప్రధాని డా॥ సాలాజార్‌కు పోర్చుగీసు భారతీయ అసెంబ్లీలోని ముగ్గురు గోవన్ సభ్యులు తమ రాజీనామాలను పంపారు. వారు: టొమాస్ ఫిపోనిడెంపో, పుర్టాడో, వైకాంట్ పిడెంపో, పురుషోత్తంకెపో.

గోవా విముక్తమై మాతృదేశంలో లీనమైనందున మాతృ దేశానుగుణంగా తాము గోవా ప్రతినిధులుగా సేవ చేయవలసి ఉంటుంది. కాబట్టి తాము రాజీనామా ఇస్తున్నట్లువారు తెలిపారు. వీరు త్రిందలేదే వామి పేట్ కాంగ్రెస్ వారు.

పుర్టాడో గోవా విజయ చర్చ జరుగుతున్నప్పుడు లిస్బన్‌లో వున్నాడు- జనవరి 31 వ తారీఖులో గోవాకు తిరిగి వచ్చాడు-

రాజీనామా ప్రతులు గోవా మిలిటరీ గవర్నర్ కాంటెక్‌కుకూడా పంపబడ్డాయి-

— —

పూల్బూరు నియోజక వర్గంలో ప్రధాని పర్యటన

పుల్బూర్ (యు. పి.), ఫిబ్రవరి 18

ప్రధానిజవహర్‌లాల్ నెహ్రూ 7 వారాలపాటు కాశ్మీర్ నుండి కేరళవరకు యెన్నికల ప్రచార పర్యటన జరిపిన తరువాత విన్న కొంతకాలం తన నియోజక వర్గంలో గడిపారు

రోజుకు సగటున 6 ఉపన్యాసాలు ఇచ్చిన ప్రధాని నిన్న మాత్రం యెన్నడూ ఉపన్యసించలేదు. నియోజక వర్గములోని గ్రామాల గుండా మాత్రమే ఆయన ప్రయాణం సాగిస్తూ ఉంటే వేలాదిప్రజలు అత్యుత్సాహంతో స్వాగతాలు చెప్పారు. ప్రధాని దాదాపు 50 పార్లు అయినా కారు నుండి దిగి ప్రజలతో కలియుంటారు. ప్రధాని యెనట తనకు ఓటివ్వమని అడుగలేదు కాని విధాన సభకు కాంగ్రెసును గెలిపించుమన్నారు. కొందరు కల్పించుకొని లోకసభకు మీకు ఓటు చేయాలిగదా అంటే ఆ విషయము నేను చెప్పాలా? అని చమత్కరించారు.

"నేనిచటినుండి లోకసభకు పోటీ చేస్తున్నామగదా?" అని ఒకగ్రామంలో ప్రధాని మిక్కిలి చమత్కారంగా ప్రశ్నించారు.

విధానసభకు లోకసభకు కాంగ్రెస్‌నే గెలిపించాలని, ఇతర పార్టీల తప్పుడు ప్రచారాలకు మోసపోగూడదని ప్రధాని పలుచోట్ల ప్రజలను కోరారు.

నాగార్జునసాగర్, భాక్రా ప్రాజెక్టుల వద్ద ఇంజనీర్లకు శిక్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

భారత దేశంలో వివిధ రాష్ట్రాల్లో పనిలోయ ప్రాజెక్టులలో పనిచేస్తున్న 20 మంది ఇంజనీర్ల బృందం ప్రత్యేక పద్ధతి సున్నపుఅతుకుడు పని. డ్రిల్లింగ్ కార్యక్రమాలలో పునశ్చరణ శిక్షణ పూర్తి చేసుకున్నారు.

వాళ్లు వారాలపాటు పొందిన యీ శిక్షణ తరగతులను కేంద్రజలవిద్యుత్ పథకం ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జున సాగర్ వద్ద యేర్పాటుచేసింది. నాగార్జున సాగర్ ఆనకట్ట వద్ద డ్రిల్లింగు, పునాదుల మన్నపునపని యిప్పుడు సాగుతున్నాయి. ఈ కార్యక్రమాల నిర్వహణలో సిద్ధహస్తులైన ఇంజనీర్లు ఉపన్యాసాలద్వారానూ, ఆనకట్టవద్ద పని జరుగుతుండగా మాపదద్వారానూ శిక్షణార్థులకు వివిధఅంశాలనుతెలిపారు.

ఆ తరువాత యీ శిక్షణార్థులను భాక్రా ఆనకట్ట వద్దకు తీసుకువెళ్లారు. అక్కడ కూడా యిదే తరహా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

ఇక్కడ శిక్షణ పొందిన ఇంజనీర్లు తాము పనిచేస్తున్న ప్రాజెక్టులో ఇట్టి కార్యక్రమాలను యిక పైన అవలీలగా నిర్వహించగలరు. — —

హైదరాబాదు, ఫిబ్రవరి 18

విత్తనాల శేఖరాలలో కలుపుతీసే కార్యక్రమము 1962 జనవరిలో హైదరాబాదు జిల్లాలో త్వరితగతిని సాగింది

కాని పైకము రైతులకు 21 టన్నుల ధాన్యపు విత్తనాలను పంచిపెట్టారు- మేలుజాతి విత్తనాలకు రూ-70,200లను కేటాయించగా అందులో మొదటిదఫాగా రూ-29,630 లను సమితులకు పంచిపెట్టారు-

కంపోస్టును కొత్త పద్ధతులలో తయారుచేయడానికయి స్థానిక ఎరువుల వనరుల అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టారు- ఈ పథకము త్రిందజిల్లాశేఖరములో ఒక ఫీల్డుమెన్, ప్రతిజిల్లాకు కేంద్రములో ఒక డిమాన్‌స్ట్రేషన్ మేస్త్రీని నియమించారు- ఈ వెంలో 571 ఎరువుల గోతులను త్రవ్వారు- ఈ పథకములో "ఉద్యోగుల వేతనము, అలవెన్సుల" త్రింద రూ-8,220 లను కేటాయించగా అందులో ఇంతవరకు రూ- 5 879 లను ఖర్చుపెట్టారు.

ఈ వెంలోజిల్లాలో 1583టన్నుల ఎరువులను పంపిణీచేశారు. 8 345 ఎకరాల విస్తీర్ణములో జపాను పద్ధతిలో వరి పంట వేశారు-జనవరి నెలాఖరు వరకు 18,288 యెకరాల మేరలో ఈ పద్ధతిలో వరిపైరు వేసుటకు జరిగింది

1961-62 రాబడి ఉత్పత్తి ఉద్యమం త్రింద నిర్ణయించబడిన లక్ష్యాలను, చేయదలిచిన కేటాయింపులను పర్గిల్లాకు, వాన్ జిల్లాకు ప్రాంతాలలో విభాగించారు- దీనిని జిల్లా పరిషత్తు స్థాయిలో సమము అమోదించాలి.

ప్రత్యేక బుణాల పంపిణీయు ఈ జిల్లాకు రూ. 15,000 లు కేటాయించారు- ఈ వెంలో 83 మందుగుంపచ్చి యెరువువిత్తనాలను పంచిపెట్టారు

ఎన్నికలలో కాంగ్రెసును గెలిపించి కొత్త చరిత్రను సృష్టించండి

నల్లగొండజిల్లా వాసులకు శ్రీ నీలం సంజీవరెడ్డి విజ్ఞప్తి

నల్లగొండ, ఫిబ్రవరి 18

దేశమంతటిదీ ఒకదారి ఐతే, నల్లగొండజిల్లా ప్రజల మార్గం మరొకటి. గత రెండు ఎన్నికలలో కమ్యూనిస్టులను గెల్పించి ఏంలాభం పొందారు? మిమ్ము తప్పుమార్గాన పట్టిస్తే వారితో పాటు మీరుకూడా తోడు ఉండి అభ్యుదయాన్ని వెనక్కునెట్టారు. ఓట్లేమో కమ్యూనిస్టులకువేసి, కాంగ్రెసు వారిని అవసరాలను తీర్చమనికోరడం నిజబేనా? ఒకసారి కాంగ్రెసును కూడా గెలిపించి చూడండి అని శ్రీ నీలం సంజీవరెడ్డి సలహాయిచ్చారు.

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి ఈనెల 15 వ తేదీన నల్లగొండజిల్లాలో ఎన్నికల ప్రచారమును సల్పుతూ రామన్నపేట వార్డుట్‌పల్లి, కక్కిరేణి బహిరంగ సభలలో ఎన్నికలలో కాంగ్రెసుఅభ్యర్థులకు విజయం చేకూర్చవలసిందని విజ్ఞప్తి చేశారు. సభలకు వేలాదిప్రజలు హాజరయినారు. కాంగ్రెసు అభ్యర్థుల స్వాగతమిచ్చుటకు వచ్చిన వారిలో నల్లగొండ జిల్లా పార్లమెంట్ అభ్యర్థులు శ్రీయుతులు కంచిరెవల్లి పెద్ద వెంకట్రామారావు, వడ్డేపల్లి శ్రీరాం, జిల్లా కాంగ్రెసు ముఖ్యులు శ్రీయుతులు శంకరరావు, లక్ష్మీనరసింహారావు, సుబ్బారావు, రామలింగారెడ్డి, రాఘవరావు, సి. గోపాల్ రెడ్డి కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి, ఉప్పుమాటల పురుషోత్తంరెడ్డి మొదలగువారు కలరు. శ్రీ నీలంవారిని పూలమాలలతో అలంకరించి ఊరేగిస్తూ వేదికవద్దకు తీసుకవచ్చారు. ఈ ఊరేగింపులో వందలకొలది పతాకలు వున్నవి. వేలాదిప్రజలు దీనిలో పాల్గొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టులు అనుసరిస్తున్న వంచనను పేర్కొనివారు చెప్పే మాటలకు చేసే పనులకు యెక్కడా పొంతన అనేది ఉండదనీ అలాంటివారికి ఎన్నికలలో మీరుఓటులేసి అవసరాలను తీర్చుకొనుటకు కాంగ్రెసు వారులను ఆశ్రయించటం జరుగుతోందన్నారు. ప్రధాని నెహ్రూ వాయకత్వాన్ని ప్రపంచదేశాలు వాంఛిస్తూ ప్రశంసలు అందచేస్తుంటే ఈదేశంలోని కమ్యూనిస్టులు విమర్శిస్తూ వైవాలాంటి దేశాలకు తేళేలుకొరుకుతుండటం అందరూ ఎరిగినదే కమ్యూనిస్టులచర్యలు నల్లగొండ జిల్లా వారికి తెలియనివిషయం ఈఎన్నికలలో కాంగ్రెసుఅభ్యర్థులకు విజయం చేకూర్చుట ద్వారా కమ్యూనిస్టులకు చక్కని గుణపాఠం చెప్పవలసిందని జిల్లాలో నూతన చరిత్ర సృష్టించవలసిందని శ్రీ సంజీవ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తరువాత నకిరేకల్ అభ్యర్థి శ్రీ కె. రామకృష్ణారెడ్డి రామన్నపేట అభ్యర్థి శ్రీ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెసును గెలిపించి మాతో మీరు పనిచేయండి. మా నిజమైన సేవ మీకు కావాలంటే కాంగ్రెసు ద్వారా అభ్యుదయాన్ని సాధించగలంకే నల్లగొండజిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి గుణపాఠంచెప్పి కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించండి అంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఉపన్యాసాల అనంతరం "చిత్రమాచారిదళం" వారు బుర్రకథలు వైజ్ఞానిక ప్రదర్శనలువివిధరూపాలలో ప్రదర్శించారు 15 వేలమంది ప్రజలు నకిరేకల్‌లో, 6 వేలమంది ప్రజలు వార్కెట్‌పల్లిలో, 9 వేలమంది ప్రజలు రామన్నపేట బహిరంగసభలలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

పై సభలలో పార్లమెంటు అభ్యర్థి శ్రీ వి. కాశీరాం కూడా హరిజనులు కాంగ్రెసు పేరు విస్మరించరాదని ప్రతి హరిజనుడు ఈనాడు ఎంతో అభివృద్ధిని పొందుతున్నాడని కమ్యూనిస్టుల మోసపు మాటలు నివవద్దని కాంగ్రెసును గెలిపించుడని కోరారు.

.....

వీసాపత్రాలు లేని పాకిస్తానీ కుటుంబం

స్వదేశానికి తరలింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 18

ఎలాంటి వీసా పత్రాలు లేకుండా గత 5 యేండ్లుగా హైదరాబాదులో నివసిస్తున్న 11 మంది పాకిస్తానీలను నగర స్పెషల్ బ్రాంచి పోలీసు అరికారులు నిన్న రాత్రి పాకిస్తాన్‌కు పంపారు

ఒకే కుటుంబానికి చెందిన యీ 11 మందిలో ఆలుమగలు వారి నలుగురు కుమారులు, 5గురు కుమార్తెలుకలరు.

5 సంవత్సరాల క్రితం పాకిస్తాన్ నుంచి యిక్కడికివచ్చిన యీ కుటుంబము కార్మికవాడ ప్రాంతంలో వుంటూ స్థానికులుమారికగా వ్యవహరించారు. చట్టవిరుద్ధంగావుంటున్న యీకుటుంబ సభ్యులను స్పెషల్ బ్రాంచి పోలీసు అధికారులు అరెస్టుతో పనికట్టి వారిని నిర్బంధంలోకి తీసుకొని పాకిస్తాన్ కు పంపడానికి యేర్పాటు చేశారు.

'కాంగ్రెసును గెలిపించాలి'

ఇత్తడి, రాగిపారిశ్రామిక సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 18

ఆంధ్రప్రదేశ్ ఇత్తడి, రాగిపారిశ్రామిక కేంద్ర సహకార సొసైటీ కార్యదర్శి ఈవిధంగా తెలియజేస్తున్నారు:

శ్రీపండిత్ జవహర్‌లాల్ నాయకత్వంలో కాంగ్రెసుపార్టీ ఒక్కటే బలవత్తరమైన రాజకీయపార్టీ. కాలాకాలంనుండి రాజకీయ అమరవంతలిగి ఉంది, మంచిని చేయగలిగి, నిజమైన జాతీయతనుపాదించేది కాంగ్రెసుపార్టీ. కావున భారతదేశంలో వివిధసహకార సొసైటీలు, కాంగ్రెసు పార్టీయొక్క ప్రాతినిధిక పారిశ్రామిక విభాగాలతో వీరవారి అభివృద్ధికై తోడ్పడునట్లుగా కృషిచేస్తున్నవి.

సోషలిస్టు విధానంతో ప్రజాస్వామ్య పరిపాలన, అంతర్జాతీయ మన్యలలో భారతదేశపు శాంతియుత ధోరణివల్ల అక్యరాజ్య సమితిలోని ప్రత్యేక గౌరవము కలిగిఉంది. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి రక్షణ కాంగ్రెసు రీతిలోనే ఉన్నది.

సహకారసంఘాలు ఇంకా అభివృద్ధి పొందాలన్నతో కాంగ్రెసు ఇంకా ప్రభుత్వాన్ని నిర్వహించాలి. అప్పుడే

యువతుల బంధాలు తప్పించుకోగలవా?

ఒకభాగ్యవంతుని కూతురు ఒకపేద యువక డాక్టర్‌కు ఆశ్రయం ఇచ్చి, పెళ్ళి చేసుకోదలచింది. అతడు మరో విద్యార్థినిని తొలి చూపులోనే ప్రేమించాడు. ఆ యువతి అతన్ని అమమానించి, అవమానించి అతని జీవితాశ

ఎలక్ట్రాను సూక్ష్మదర్శినితో పది లక్షల రెట్లు పెద్దదిగా చూడవచ్చు

డుసెలుడార్ఫులోనున్న గొప్ప జర్మను పరిశోధన కేంద్రము

డుసెలుడార్ఫ్, ఫిబ్రవరి 18

పుట్టకురుపు (కేన్సరు) వంటి అసాధ్య వ్యాధి నివారణకు దారితీసిన "ఎలక్ట్రాను సూక్ష్మదర్శిని" ని పశ్చిమ జర్మనీవిజ్ఞానులు నిర్మించారు. ప్రపంచమందు ప్రజలు దీనివల్ల సుఖపడతారు

సూక్ష్మజీవత (మైక్రోబ్రోన్) లో కోసిన శరీరకణాలు, శరీర నాళములలో ఉండే సూక్ష్మజీవులు మొదలైన వాటిని ఎలక్ట్రాను సూక్ష్మదర్శినితో పదిలక్షల రెట్లు పెద్దదిగా చూడవచ్చును. ఇట్టి అతి సూక్ష్మజీవకణముల జీవిత రహస్యమును తెలుసుకొనడానికయి డుసెల్ డార్ఫ్ "ఇనిస్టిట్యూట్ ఫర్ బయోఫిజిక్స్ ఆండ్ ఎలక్ట్రాను మైక్రోస్కోపీ" అను సంస్థలో పరిశోధన కృషి చురుకుగా సాగుచున్నది. అనేక శాఖలు గల పెద్ద భవన నిర్మాణములో ఇటీవల ఈ సంస్థను పెద్దదిగా చేయుట గూడా జరిగింది. ఎలక్ట్రాను మైక్రోస్కోపీ అను శాస్త్రమున ఖండాంతర యారవు అంతటలోను ఈ సంస్థ ఎన్నదగినది. ఇదివరకు యు.ఎస్. అమెరికాలోను స్వీడనులోను జరిగిన పరిశోధనాత్మక కృషి వంటిది ఇచ్చట జరుగుటకు అన్ని హంగులు, అవసరములు కల్పించబడినవి. ముఖ్యముగా ఈసంస్థలో జరుగు పరిశోధనలలో గణనీయమైనవి జీవ, వైద్యశాస్త్రములకు చెందినవి.

ఎలక్ట్రాను సూక్ష్మదర్శినిని ఏ ఏ ప్రయోగ క్షేత్రములలో ఎట్లు ఉపయోగిస్తారో సూచించు ఫొటోగ్రాఫులు ఈ సంస్థకు చెందిన ముందు హాలులోకలవు. ఇందులో కణ నిర్మాణము నందలి అనగా సాధారణముగ ఆరోగ్య పరిస్థితిలోను, జబ్బు పడినప్పుడు జరుగు మార్పులు స్పష్టముగా చూడనగును. ఎలక్ట్రాను సూక్ష్మదర్శిని ఆధారముగా లభించిన పరిశోధనా ఫలితములు వైద్య జీవశాస్త్రములందు రోగ నిదానమునకు, నివారణ కుపయోగించును. మానవులు, జంతువులు, వృక్షజాతులకు చెందిన జీవకణములో జరుగు ప్రక్రియ ఎలా జరుగుతుందో తెలియదు. ఇట్లే ఒక పదార్థము భోజ్యము. సూక్ష్మక్రిమి. రోగనివారకములు—అన్ని ఒక కణ కేంద్రమున భిన్న రసాయనిక, భౌతిక మార్పులకు గురియగుచున్నవి మనకు బయటకు మొత్తము మీద ఫలిత క్రియయే మార్పుగా తెలియుచున్నది, అయితే ఇది అంతా ఎలక్ట్రాన్ సూక్ష్మదర్శిని కనిపెట్టక పూర్వపు సంగతి.

ముప్పదిఏళ్ళక్రితము విజ్ఞానవేత్తలు కణము యొక్క సాధారణ విషయములను తెలుసుకొనుటకు జాగ్రత్తలు తీసికొనవలసిన అవసరముండేది దీనికి కారణము వాడు లభించే ఉత్తమ్రేణి చాక్షుష సూక్ష్మదర్శిని కూడా అంతశక్తిమంతమైనది కాకపోవడమే అదికూడా మూడు వేల రెట్లు మాత్రమే. చాక్షుష సూక్ష్మదర్శినిలో వుపయోగించే ప్రత్యేకగాజు కటకములలో అనేకలోట్లుండుటవలన సూక్ష్మ కణ నిర్మాణమునందు అనేక అవసవ్యములు గోచరించుటకూడా కద్దు 1932 లో బెర్లిన్ నగరములోనున్న టెక్నికల్ యూనివర్సిటీకి చెందిన ఎర్నస్టు రూస్కా, బోడోఫాన్ లో రిగ్సు అను జర్మను విజ్ఞానుల పరిశోధనా కృషి ఫలితముగా వారు సమర్పించిన నమూనా-ప్రప్రథమం ఎలక్ట్రాను సూక్ష్మదర్శిని నిర్మాణమునకు దారితీసింది. వీరి కృషిలో విజ్ఞాన ప్రగతిలో ఒక ముఖ్యఘట్టము. అంతకు ముందున్న ఇబ్బందులు ఒక్కసారి పరిష్కారమయ్యాయి.

ఎలక్ట్రాను కణ పుంజము శూన్య ప్రదేశమును ప్రవేశించి అయస్కాంత క్షేత్రము ద్వారా పయనింప జేసిన అకణపుంజము కొన్ని భౌతికధర్మములను పొంది గాజు కట మువలె ప్రవర్తించును అనువైజ్ఞానిక సూత్రము నాధారముగా పై తెప్పిన విజ్ఞానులు ఎలక్ట్రాను సూక్ష్మదర్శినిని నిర్మించిరి. ఇందు అయస్కాంత క్షేత్రము. విద్యుత్ప్రవాహము సహాయమున చేకూర్చబడినది. ఈ సాధనమునందు ఏర్పడు విద్యుదయస్కాంత కటకము మనము పరిశోధింపదగు వస్తువును పది లక్షల రెట్ల వరకు పెద్దదిగా స్వయంప్రకాశిత తెరపై కనుపింప జేయును. లేదా స్వయం చాలన కెమేరా ద్వారా దాని ఫొటోగ్రాపు పొందవచ్చును. అనగా సూక్ష్మాతి సూక్ష్మ వస్తువు ద్వారా ఎలక్ట్రాను కణపుంజము పయనించును. సూక్ష్మతత (మైక్రోటిన్) యొక్క అతిసూక్ష్మకత్తులు పారఫిన్ మైనములో ఉంచబడిన మచ్చును 10 000 భాగములుగా కోయును. ఆ మైనము మందము అంగుళములో 8 లై 64వ వంతు మాత్రం ఉండును.

అనాదినుండి మానవాళినిపీడిస్తున్న పుట్టకురుపు (కేన్సరు) వంటి రోగములను నివారించుటకు ఎలక్ట్రాను సూక్ష్మదర్శిని ఎంతయినా ఉపయోగిస్తుంది

(యు పి యస్-)

.....

అందోలు నియోజకవర్గ గ్రామాలలో ఎన్నికల ప్రచారం

మెదక్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని చే

జోగిపేట, ఫిబ్ర 18

మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్-లక్ష్మారెడ్డి అందోల్ నియోజక వర్గం గ్రామాలలో యీ నెల 18న ఎన్నికల పర్యటన నిర్విరామంగా జరిపారు ఈ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ మతి లక్ష్మీదేవమ్మను ఎన్నికలలో బాపర్చవలసిందని ఆయా గ్రామాలలో జరిగిన బహిరంగ సభలలో ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు డోకూరు శాడు మన్నూరు శాకెల్ల, ఆకుసానిపల్లి, బ్రాహ్మణపల్లి నేరడిగుట యెర్రారం పెద్దాపురం గ్రామాలలో జరిగిన సభలకు వేలాది ప్రజలు హాజరవటమే కాక కాంగ్రెసు అభ్యర్థికి విజయము చేకూర్చుటకు శపథంచేశారు.

శ్రీ లక్ష్మారెడ్డి పర్యటనలో నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి లక్ష్మీదేవమ్మ భర్త శ్రీ రాజరామచంద్రారెడ్డి సులుగుట చంద్రయ్యలు పాల్గొని ఎన్నికలసభలలో దేశపరిపాలనాధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెసు సాధించిన విజయాలను గురించి వివరించి సంస్థ ఆశయాలను లక్ష్యాలను సఫలీకృతం చేయుటకై ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు ఓటు చేయవలసిందని ఓటరులనుద్బోధించారు.

.....

మూడేండ్లలో ద్విగుణీకృతమైన విజ్ఞాన మందిరాలు

పశ్చిమబెంగాలులో మరో రెండు

న్యూఢిల్లీ ఫిబ్ర 18

శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తున్న విజ్ఞానమందిరాల సంఖ్య మూడేండ్లలో రెండు రెట్లుకన్న మించింది. గ్రామప్రాంతాలకుచెందిన శాస్త్రీయ కేంద్రాలను విజ్ఞాన మందిరాలను వ్యవహరిస్తున్నారు. ఇవి 1958లో 18 మాత్రమే ఉండగా ఇప్పుడు వీటిసంఖ్య 41కి పెరిగింది

దేశములోమరో 18 విజ్ఞాన మందిరాలు నెలకొల్పడానికి స్థలాల యెంపికను ఆమోదించారు.

పశ్చిమబెంగాలులో 5 విజ్ఞానమందిరాలు పనిచేస్తున్నాయి. బరుద్వాన్ జిల్లాలోని కాల్నాల్ లోనూ. మిద్నాపూర్ జిల్లాలోని ఎర్గోడాలోనూ, 24 పరగణాలజిల్లాలోని హరోవాలోనూ, హుగ్లీజిల్లాలోని ఇతచువాలోనూ, బంకురా జిల్లాలోని జిలిమిలీలోనూ పని చేస్తున్నాయి.

మధ్యప్రదేశ్ జిల్లాలోని బహరాలో ఒకటి. బాంకురా జిల్లాలోని శాల్బోనిలో మరొకటి అదనముగా రెండు విజ్ఞాన మందిరాలు నెలకొల్పడానికి స్థలాల ఎంపికను ఆమోదించారు.

మధ్యప్రదేశ్ జిల్లాలోని డాంటానులో మరో కేంద్రం నెలకొల్పడానికి ఒక ప్రతిపాదన విషయమై పశ్చిమబెంగాలు ప్రభుత్వముతో కలిసి భారత ప్రభుత్వం పరిశీలిస్తుంది.

ఈ విజ్ఞాన మందిరాల యేర్పాటు పథకాన్ని 1958లో శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధక సంఘం ప్రారంభించింది. ఈ పథకం అమలుజాప్యత 1955 లో భారత ప్రభుత్వానికి అప్పగించబడింది

— —

మద్రాసు ఎం.పి. లకు వృత్తిపన్ను మినహాయింపు

మద్రాసు, ఫిబ్రవరి 18

పార్లమెంటు సభ్యులపై వృత్తి పన్ను విధించగూడదని మద్రాస్ ప్రభుత్వం నిర్ణయించింది- మద్రాసు కార్పొరేషను కమిషనర్‌కు, మున్సిపాల్టీ, టౌన్, పంచాయత్ అధికారులకు గూడ పన్ను విధించగూడదని తెలియజేయబడింది.

రాజ్యసభ, లేకలోకసభసభ్యులుగా నుండుట ఉద్యోగం క్రిందికి రాదు. అదొక వృత్తి కాదు కనుక పన్ను చెల్లించనవసరముండదు అని ప్రభుత్వం నిర్ణయించింది. శాసనసభా సభ్యులకు యిదివరకే యీ మినహాయింపు యీయబడింది.

నారీలోకం:

ఇల్లాలికలలు

సాధారణముగా ప్రతి గృహిణి వాంఛించేదేమిటి? ఇవిడ కనేకలలేమిటి? సంతుష్టి పొందిన గృహిణి ఉన్న కుటుంబం కళకళలాడుతూఉంటుంది. కుటుంబపు జీవన ఛాయా, అభ్యుదయము ఆవిడమీదఆధారపడిఉంటాయి. అందుకనే "ఇయం గే హేతి స్త్రీ" అన్నారు పెద్దలు ఆమె కోరికలు ఎంతవరకూ ఆచరణయోగ్యమయినవి? యీ విషయాలపై యితర దేశాలలో జరుగుతున్న కృషి చూస్తే మన దేశములో కూడా పారిశ్రామిక వేత్తలూ ఉత్పత్తిదారులూ, తగు సంఖ్యానివరాలు సేకరిస్తే ఎంతో లాభదాయకంగావుంటుందనిపిస్తుంది. కుటుంబాలకి కావలిసిన కొనుగోలు సరుకులేవో, అవి ఎలా ఉంటే బాగుంటుందో ఉత్పత్తిదారులు తెల్సుకోవాలంటే, ఆసంఖ్యావివరాలు అవసరము. ఉదాహరణకి జర్మనీలో 1930 లో సేకరించిన వివరాలు చూడండి.

పశ్చిమ జర్మనీ జనాభా 6 కోట్ల 50 లక్షలు. ఒక కోటి 50 లక్షల కుటుంబాలున్నాయి వీటిలో నాలుగు కోట్ల 70 లక్షలమంది సభ్యులున్నారు. కుటుంబపు ఆదాయములో రూపాయికి ముప్పావలా వరకూ ఆహారపు ఖర్చులు. కొనగోలు సరుకుల క్రింద ఖర్చు అవుతుంది అంటే దేశపు మొత్తముమీద 50 బిలియన్‌ల జర్మన్ మార్కులు కొనుగోలు సరుకులకోసం ఖర్చు పెడతారు పీటి లో 81 బిలియన్‌ల వరకూ ఆహార పదార్థాలకి ఖర్చు అవుతుంది. మిగిలిన 20 బిలియన్‌లూ గృహిణులు యింటికి కావలిసిన సరుకు సామగ్రి కోసం, తమ కోరికల కోసం ఖర్చు పెడతారు నాలుగు కోట్ల 70 లక్షల కుటుంబీకులకోసము. ఒక కోటి 50 లక్షల మంది గృహిణులు పెట్టే ఖర్చు వారి అభిమతము మీద, వారి వాంఛల మీద ఆధారపడి ఉంటుంది. అందుచేత పారిశ్రామిక వేత్తలు, ఇల్లాండ్ర వాంఛ లేమిటో తెల్సుకోడానికి సంఖ్యా వివరాలు సేకరించారు వారికి కావలిసిన రకం సరుకులే తయారు చేసి మార్కెటు చేస్తారు.

ఈ సంఖ్యా వివరాలను బట్టి, వారి ప్రశ్నావళికి జర్మన్ మహిళాలోకము యిచ్చే సమాధానాలబట్టి జర్మనీలో ప్రతిగృహిణీ వాంఛించే సరుకులేమిటో చూస్తే చాలాచిత్రంగా కనపడుతుంది

అన్నిటికన్న యెక్కువగా, అంటే నూటికి 88 మంది వరకూ తమకు మంచుగడ్డ పెట్టుకునే "ఐస్ బాక్సులు" కావాలని సూచించారు. కాగా వారు తమకి కావల్సినది, ఆధునిక పద్ధతుల్లో, తేలికగా శుభ్రపర్చడానికి వీలుగా చవకగా, అందంగావుండేవి కావాలని కోరారు.

వంట, ఇంటి, పనుల శ్రమ తగ్గించే పరికరాలు. ముఖ్యముగారిఫ్రిజిరేటర్ బట్టలు ఉతికే యంత్రము కావాలని నూటికి 25 వంతుల మంది వారుకోరారు. బట్టలు ఉతికే యంత్రాలు తయారు చేసే పెద్ద జర్మన్ కంపెనీ ఒకటి, యిప్పటికప్పుడే వేలాది యంత్రాలకోసం ఆర్డర్లను మోదుచేసుకుంది, నూటికి 23 వంతుల మందివరకూ టెలివిజన్ సెట్ కావాలని సూచించారు. జర్మనీలో నూటికి 45 వంతుల మందివరకూ తమ రేడియోలని వంటింట్లో పెట్టుకుంటారు. టెలివిజన్ సెట్టు మాత్రం వంటింట్లో పెట్టుకోడానికి వీలయినవి కావాలో లేదా కూర్చొనే గదిలోనికి కావాలో వారు సూచించలేదు.

ఇక విద్యుచ్ఛక్తి సహాయముతో పంటచేసే యంత్రాలు కావాలని జర్మన్ మహిళలలో నూటికి 15 వంతుల మంది కోరారు. ఇవి చాలా ఖరీదయినవనటం చేత, తాము వాటి నిప్పట్లో కొనలేకపోయినా, ఒక టి రెండేండ్లలో కొనగలమని వారుఆశిస్తున్నారు.

నూటికి 10 వంతుల మంది, విద్యుచ్ఛక్తి సహాయంతో ఇళ్ళు తుడుచుకోడానికి ఉపయోగించే వెక్యూమ్ క్లీనర్లు కావాలని కోరారు.

ఇకయీ సరుకులు కావల్సిన వారిలో నూటికి నలభయి అయిదు వంతుల మంది వరకూ, తమకి కావలిసిన సరుకులు తమతమ నగరాలలోనే కొనుక్కుంటామనీ, దానివల్ల వారు మరమ్మత్తులు చేయించుకోవడం వీలవుతుందనీ వ్రాశారు. నూటికి అయిదు వంతుల మంది గ్రామ సీమలలో ఉండేవారు మాత్రము తమ సరుకులని నగరాలలో పెద్ద కంపెనీలకి ఆర్డర్లుయిస్తామన్నారు. కొద్ది మంది దేశములో తయారయినవి కాక, విదేశాలలో తయారయి, తమ అభిలాషలకి అనుగుణముగా వున్నవి తెప్పించుకుంటామన్నారు.

చాలా మంది గృహిణులు తమ సరుకులని వరావరి పెద్ద కంపెనీల వద్ద నుంచి టోకుగా కొని లాభం పొందుతామని వ్రాశారు.

కాగా భారత దేశపు మహిళాలోకం కనేకలలేమిటో తెల్సుకోడానికి మనకు తగు వివరాలు లేకపోవడము విచారకరమైన సంగతి.

— "ఇంటా"

ద్రావిడమున్నేత్రికజగం కాంగ్రెస్ వ్యతిరేకి

అందుకే దానిని స్వతంత్ర పార్టీ బలపరుస్తున్నదని శ్రీ రాజగోపాలాచారి వింత ధోరణి

మద్రాసు, ఫిబ్ర 18

ద్రావిడ మున్నేత్ర కజగము కాంగ్రెస్‌నువ్యతిరేకిస్తుందిగనుక స్వతంత్రపార్టీ దానిని బలపరుస్తుందని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు.

ద్రావిడమున్నేత్రకజగం స్వతంత్రద్రావిడవాదును కోరుటను ప్రస్తావించి అదొక ప్రత్యేక సమస్య అని యెన్నికలతో దానిని ముడివేయరాదని కోరారు. రాష్ట్రాల పునర్విభజన సందర్భంగా ప్రత్యేక దక్షిణ రాష్ట్రఏర్పాటును అభ్యర్థించానని శ్రీ రాజగోపాలాచారి చెప్పారు. కానిముందు ఎవుడైన ప్రత్యేక రాష్ట్రం కావాలని ద్రావిడ మున్నేత్ర కజగం కోరితే వారి కోరికను బలపరచమని స్వతంత్ర పార్టీ నాయకుడన్నాడు.

ప్రస్తుతం రెండు పార్టీలు యేకతాటిపై నడచుటకు కారణం కాంగ్రెస్‌ను గద్దె దించుటకేనని శ్రీ రాజగోపాలాచారితెలిపారు.

కృష్ణగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న తన కుమారుడు శ్రీ సి. ఆర్. నరసింహన్‌కు స్వతంత్ర పార్టీ పక్షాన పోటీ యొడుకు పెట్టలేదని ప్రశ్నించగా "నా కుమారుని నేనెందుకువ్యతిరేకించాలి కొన్నిమానవ సాంప్రదాయాలను కుటుంబసంబంధాలను నేను అనుసరించదలచా"నని రాజగోపాలాచారి అన్నారు. ద్రావిడ మున్నేత్ర కజగం అచట పోటీ చేయుచున్నది. స్వతంత్ర పార్టీ గూడ పోటీ చేస్తే ఓట్లను విభజించి కుమారుని గెలిపించుటకు నేనుయెత్తు వేశానని విమర్శించేవారని గూడ ఆయన అన్నారు.

— —

ఎడ్ల గోపయ్యకు విజయం తథ్యం

సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు

సూర్యాపేట, ఫిబ్ర 18

సూర్యాపేట నియోజకవర్గములో కాంగ్రెస్ అభ్యర్థి ఎడ్లగోపయ్య ఎన్నికలలో గెలుపొందగలడని ఈ నియోజక వర్గ పరిస్థితుల ద్వారా స్పష్టపడుతున్నది.

ఎన్నికల తేది సమీపించిన కొలది కమ్యూనిస్టులకు ఓటిపోగలమనే అధైర్యంతోగంగవెర్రులతో కేకలేస్తున్నారు. ఈనియోజకవర్గంలోని బహుళ ప్రజానీకం కాంగ్రెసుఅభ్యర్థి ఎడ్లగోపయ్యను గెలిపించి తీరుతాం అనే దీక్షతో అత్యంత ఉత్సాహంతో కాంగ్రెసు గెలుపును గూర్చి అవిరళ కృషి సల్పుతున్నారు.

గ్రామాలలోప్రజలు ఎడ్లగోపయ్యను గెలిపించుటకు తండోపతండాలుగా కదలి కాంగ్రెసు ఎన్నికలలో పాల్గొనటం ప్రచారం సాగించారు. హరిజనులంతా ఏకముఖంగా ఎడ్ల గోపయ్యను గెల్పించుటకు నిర్ణయంగావించుకొని, తమ హరిజన సోదరులకువిజ్ఞప్తి చేస్తూ ఈసారి ఎడ్ల గోపయ్యను కాంగ్రెసు అభ్యర్థి గెలిపించాలని, నల్లగొండ జిల్లా హరిజనులంతా ఈసారి కాంగ్రెసుకేమీటుయివ్వాలని విజ్ఞప్తి చేశారు.

— —

ఫ్రాన్సు, అల్జీరియా శాంతి సంప్రదింపులు

ఫ్రెంచి వర్గానికి సంతృప్తికరంగా సమాప్తి

ప్యారిస్, ఫిబ్ర 18

ఫ్రాన్సు - అల్జీరియా శాంతి సంప్రదింపులు గతరాత్రి ఫ్రెంచి ప్రతినిధి వర్గానికి సంతృప్తికరంగా ముగిసినవని ప్రభుత్వ సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది.

గత 7 సంవత్సరాల అల్జీరి యుద్ధానికి స్వస్తిచెప్పుటకు యీసందర్భముగా అంగీకారం కుదిరింది. ఫ్రాన్స్, స్విస్ సరిహద్దు సమీపాన గత ఆదివారము చర్చలు ప్రారంభమైనవి. ఈ సమావేశంలో రెండుఒడంబడికలు అంగీకరింపబడినవి మొదటిది యుద్ధంరద్దుచేయబడినది; రెండవది రాజకీయ సమస్యలకు చెందినది.

.....

బోటు ప్రమాదంలో 4 గురి మృతి

అబల్ పూర్, ఫిబ్ర 18

నర్సింగ్‌పూర్ జిల్లాలోని కారియా గ్రామంలో నర్మదానదియందుముగ్గురు స్త్రీలు ఏడు సంవత్సరాల బాలుడు ప్రమాదానికిగురై మరణించారు. 24 గురు ప్రయాణికుల తీసుకొనివెళ్తున్న బోటు నదిమధ్యలో నీటమునగడంవల్ల ఈ ప్రమాదం సంభవించింది.

జాతీయ గీతాన్ని, ఉపాధ్యాయుల్ని దూషించలేదు

వాఙ్మయ మహాధ్యక్షుడు శ్రీవడ్లమూడి గోపాలకృష్ణయ్య వివరణ

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

గురజాడ శతతమ వర్షజయంతిసందర్భంగాను, ఉస్మానియా విశ్వవిద్యాలయం సర్వకళాశాలల ఆంధ్రాభ్యుదయోత్సవాల సందర్భంగాను తాము చేసిన ప్రసంగ విషయాలంటూ ప్రకటితమైన వార్తలను ఖండిస్తూవాఙ్మయ మహాధ్యక్షుడు శ్రీవడ్లమూడి గోపాలకృష్ణయ్య యీక్రింది ప్రకటనచేస్తున్నారు:

ఆంధ్రాభ్యుదయోత్సవాల సందర్భంగాను ఇతరశాఖా నేనుచేసిన ప్రసంగాలలో మన జాతీయగీతాన్ని అవమానించినట్లు దూషించినట్లు ప్రకటించడం జరిగింది. నేను మన జాతీయ గీతాన్ని అసలు దూషించలేదు "జనగణమన" గేయం జాతీయ గీతంగా ఉండడానికి అర్హమైనదాకాదా అన్న సంగతి నేను చర్చించలేదు. "జనగణమన" "నమోహిందుమాతా" "వందేమాతరం" అన్న మూడు గేయాలూ వ్రాయబడిన రోజుల్లో-అంటే దాదాపు నలభై యేళ్ళ క్రిందట-ఆగేయాలపట్ల శ్రీగురజాడ అప్పారావుగారికి ఎటువంటి భావాలు కలిగాయో "దేశమును ప్రేమించుమన్నా" అన్న గేయాన్ని రచియించడంలోగురజాడ వారి అంతర్యమేమో వివరించాను. దేశభక్తి గేయంలోఉన్న గొప్పతనం గురించి వివరించాను. దేశభక్తి గీతం రచించబడినప్పుడు "జనగణమన" గీతం మన జాతీయ గీతం కాదన్న సంగతి మనం ముఖ్యంగా గుర్తించాలి-అరచన జరిగిన కాలంలో గురజాడలో ఉన్న భావాలు నలుగురు ముగ్గురికి తప్ప యితరులకి తెలియనివి తెలియజేశాను. ఇంతకు మించి నేనుచేసిన వంలేదు నేను వెల్లడించినవి గురజాడవారి భావాలనీ అభావాలు "జనగణమన" జాతీయంగా రూపొందనీ కాలంలో రూపొందినవనీ గుర్తించాలి,

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో శ్రీఖండవల్లి చలమచర్ల దివాకర్ల దుర్గయ్యలాంటి సదధ్యాపకులు నాకు గౌరవనీయులైనవారు. కొందరు వున్నారు. ఉపాధ్యాయులపట్ల నాకు ఎప్పుడూ దురభిప్రాయంలేదు. నేను నిత్య ఉపాధ్యాయుణ్ణి నిత్యవిద్యార్థిని నన్ను సంగతి మర్చిపోను. కొందరు ఉపాధ్యాయులు ముఖాతత్వాలతో విద్యార్థుల్ని చేరదీసి తమతోపాటు విద్యార్థుల్ని కూడా అపమార్గములో పెడ్తున్నారు. ఇటువంటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులో అధ్యాపకులు నాకు తెలియదనీ ఇటువంటి వారికి విద్యార్థులు లోబడి వినియోగపడరాదనీ వివరించాను. ఉపాధ్యాయులందరూ అపాధ్యాయులని నేనన లేదు.

విద్యార్థుల్ని పాడుచెయ్యడంలో పత్రికలు కూడా పాత్రవహించుతున్నాయని నేనన్నట్లు వచ్చిన వార్త అసలు తలతోకా లేనివార్త అనీ పరైనది కాదనీ మనవి చేస్తున్నాను.

.....

యల్లారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థి

తప్పక గెలుస్తాడని పరిశీలకుల భావన

యల్లారెడ్డి, ఫిబ్ర 18

యల్లారెడ్డి నియోజకవర్గము ఎన్నికల నిమ్నాహములో శ్రీ ఎస్. లక్ష్మగౌడ్ [శాలుకాకాంగ్రెస్ అధ్యక్షులు] మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కార్యకర్తలు కలిసి శ్రీమతి టి ఎన్. సదాలక్ష్మి డిప్టీ స్పీకర్ గారితో ప్రతి పల్లెటూరు తిరుగుచు ప్రచారముచేయుచున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు.

.....

హిందుస్తాన్ టైమ్స్ విలేఖరి బహిష్కరణ

కాట్మండు, ఫిబ్ర 18

న్యూఢిల్లీనుండి వెలువడే హిందుస్తాన్ టైమ్స్ పత్రిక విలేఖరిని తమ దేశంనుండి ఇరువదిరెండుగంటలలోగా వెళ్ళిపోవలెనని నేపాల్ ప్రభుత్వము ఆదేశించింది. ఈ ఉత్తర్వు గురువారం సాయంత్రం జారీచేయబడింది. ఈ విలేఖరి నిన్న ఉదయం ఢిల్లీ వెళ్ళాడు

మాల్టాలో ఎన్నికలు

మాల్టాలో ఈనెల 17 న ప్రారంభమైన ఎన్నికలు 19 న ముగుస్తాయి. ఇప్పుడు జరుగుతున్న ఈ ఎన్నికలకు ఇంత ప్రాముఖ్యం దేనికి? దేనికంటే స్వపరిపాలనాధికారం మాత్రమే కాక మాల్టాలో ఇప్పుడు అమలులో ఉన్న రాజ్యాంగంకంటే మంచి రాజ్యాంగమును అమలు జరపాలని బ్రిటిష్ ప్రభుత్వం సంకల్పం కనుక.

బ్లడ్ సంఘం నివేదిక ఆధారంగా అమలుజరిపిన రాజ్యాంగం ప్రాతిపదికపై జరుగుతున్నవి ఈఎన్నికలు. ఆ రాజ్యాంగమేఅధికారమాట కాదనిబ్రిటన్ విశదంచేయడం మరొక విశేషము.

కొత్త రాజ్యాంగమును మాల్టాలోని రాజకీయ పక్షాలన్నీ విమర్శించినవి—ఎన్నికలను నిషేధించి పాల్గొనక పోతవేమోననిపించినది ఒకప్పుడు మరి ఎన్నికలలో పాల్గొనవలెననే రాజకీయ పక్షాలన్నీ నిర్ణయించినవి ఇప్పుడు చాలాకటాకటిగా ఉంటుంది పోటీ. కనుక వివిధ పార్టీల వైఖరినీ పరిశీలించుదాము.

పార్టీల వైఖరి:పూర్తిగా తటస్థంగా ఉండాలనీ, ఏసైనిక కూటమిలోమా చేరకుండా షరతులేమీలేని సంపూర్ణ స్వాతంత్ర్యం మాల్టాకు కావాలనీ అంటున్నది లేబర్ పార్టీ. కామన్వెల్తులో సభ్యత్వంగల పూర్తి స్వాతంత్ర్యంతమ దేశానికి కావాలంటున్నారు నేషనలిస్టుపార్టీ నాయకుడు డాక్టరు బోర్డు ఆలిసీర్

బ్రిటన్‌తో సన్నిహితంగా ఉంటూ కామన్వెల్తులోసభ్యత్వంగల పాశ్చాత్య ప్రజాస్వామ్యంగా తమ దేశం ఉండాలంటున్నారు మిస్ మాబెల్ స్టిఫ్ లెండ్ నాయకత్వంలోని ప్రోగ్రెసివ్ కాన్స్టిట్యూషనల్ పార్టీవారు

ఆర్థికంగా లాయక్‌గా ఉండే పద్ధతి డొమీనియన్ స్టేటస్ కావాలని డెమోక్రటిక్ నేషనల్ పార్టీ అభిమతం.

కిందటి ఎన్నికలలో లేబర్ పార్టీకి ఎక్కువ మెజారిటీ వచ్చినది. ఈసారి ఎన్నికలు ఇదివరకటి కంటే విస్తృతముగా జరగబోతున్నవి కనుక మిశ్రమ ప్రభుత్వం ఏర్పడేఅవకాశాలు ఎక్కువ ఉన్నయ్. వీటన్నింటి కంటే ముఖ్యమైన సంగతి మాల్టాలో కాథలిక్ చర్చి ప్రాబల్యం ఎక్కువకనుక ఆసంగతిని దృష్టిలో పెట్టుకొని మాల్టాభవితవ్యత సంగతి అంచనా వేయవలసి ఉంటుంది.

కొత్తగా ఏర్పడే పార్లమెంట్‌లో 50 మంది సభ్యులుంటారు. 1947 రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన పార్లమెంట్ లో మొత్తం 40 మంది సభ్యులు కొత్తరాజ్యాంగంలోని ఇటువంటి అంశములన్నింటిని గురించి మాల్టా నాయకులు చర్చిస్తున్నారు. ఏమైనా 1958 కొట్లాటలూ, అశాంతి కారణముగా రద్దయిన ప్రజాప్రభుత్వ విధానమును ఇప్పుడు పునరుద్ధరిం సంకల్పించినందుకు మాల్టా నాయకులను అభినందించాలి.

నాలుగు మూలస్తంభాలు: జాతీయ ఐక్యతా భావమూ, రాజకీయ నిపుణులూ, ఆర్థిక పాటవమూ పరిపాలనా సామర్థ్యమూ అనేవి నాలుగూ దేశ స్వాతంత్ర్యానికి నాలుగు మూలస్తంభాలని మాల్టా నాయకులు గ్రహించడం అవసరము వాస్తవిక రాజకీయ నాయకత్వంద్వారా జాతీయఐక్యతా భావమూ, తద్వారా ఆర్థిక పాటవం పెంపొందించే విధానాలూ మాల్టాలో రూపొందగలవని నాఅభిప్రాయము.

1958 నుంచి ఆర్థికాభ్యున్నతి కొంత జరిగినది. పరిశ్రమలు చాలా విస్తృతమైనవి. 1963 వరకూ అమలు జరిగే పంచవర్షాభ్యున్నతి ప్రణాళికకు పౌ 8,22,50,0 0 లు కేటాయించినారు. ఇందులో పౌ 2,92,50,000లు అప్పులూ సహాయంగా బ్రిటన్ ఇచ్చినది.

ఈ పరిశ్రమల అభివృద్ధికృషికి కారణం యుద్ధ స్థావరంగా మాల్టా ప్రాముఖ్యం తగ్గడం అంటే బ్రిటన్ రక్షణ వ్యయం తగ్గినది ఈపద్దున. మరి మాల్టాకు అదే ప్రధాన ఆదాయ మార్గం.

అంత మాత్రాన మాల్టా నౌకా నిర్మాణకేంద్రం మూలపడుతుందని కాదు. నిర్వహణ వాణిజ్య సంస్థకు మారినది. వాణిజ్య అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి ధన సహాయం ఇస్తుంది బ్రిటిష్ ప్రభుత్వం.

వ్యవసాయం కూడా మెరుగుపడినది. "యంత్రపరిశ్రమ" అభివృద్ధి చెందినది.

శాంతి అవసరం:-పార్టీరాజకీయాలు క్రుతి మించితే దౌర్జన్యమేగదా? అటువంటి కార్యకలాపాలను మాల్టా రాజకీయ నాయకులందరూ నిరసించాలి. కాంగో అనుభవం ఉండనే ఉన్నదిగదా?

మాల్టా జనాభా 8 19 668.1957 లెక్కల ప్రకారం. చాలా శ్రమించే జాతి. సొంత సంస్కృతి సంప్రదాయాలున్నవి. వారికి శాంతి కావాలి ఇంత కాలమూ వారితో సన్నిహిత సంబంధాలు నెరపుతూ వచ్చిన బ్రిటిష్ ప్రజలు మాల్టాప్రజలకు సుఖశాంతులు లభించవలెనని అభిలషించుతున్నారు. అయితే మరి రాజకీయ నాయకుల చేతులలోనే ఉన్నది వ్యవహారమంతా.

— డాన్ టెయిలర్

జనరల్ ఎన్నికలు పోలింగు జరిగే సమయంలో ఓటు చేయుటకు పశ్చిమ బెంగాల్ మహిళలు పోలింగుస్టేషన్ వద్ద బారులుతీరి నిలబడిఉన్నప్పు దృశ్యం.

పబ్లిక్ స్థలాలకు ఉద్యోగంలో నున్న వారి పేర్లు

ఇకముందు పెట్టకూడదని పాక్ ప్రభుత్వ నిర్ణయం

కరాచి, ఫిబ్రవరి 18

ప్రభుత్వ ఉద్యోగిగాని, ప్రభుత్వ ప్రతినిధిగాని ఉద్యోగంలోనున్నపుడు అతనిపేరును యేదైనా స్థలమునకు గాని సంస్థకుగాని పెట్టుటకు యిక ముందు అంగీకరించుట జరుగదని పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది. జాతీయ

పిప్లానిలో కర్ఫ్యూ

78 గురికి గాయాలు,

పలువురి నిర్బంధం

భోపాల్, ఫిబ్ర 18

పిప్లానివద్దగల కేంద్రప్రభుత్వ భారీ విద్యుత్ పరికరాల కర్మాగారములో ఈ మధ్య జరిగిన ప్రదర్శనల సందర్భముగా 78 మంది గాయపడినారు ఈ కర్మాగారంలో సమ్మె జరుగుతుండ బట్టి నిన్నటికి ఐదురోజులు. దీనిలోపని చేసే కార్మికులలో 650 మందిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు నేటి ఉదయం వరకు కర్ఫ్యూ విధించబడినది.

రాజధానికి ఫ్రెంచి రాయబారి రాక

హైద్రాబాదు, ఫిబ్ర 18

ఇండియాలో ఫ్రెంచి రాయబారి శ్రీ జీన్-పాల్ గార్నియర్, ఆయన సతి శ్రీమతి గార్నియర్ నేటి ఉదయము 9-15 గంటలకు ఢిల్లీనుంచి హైద్రాబాదుకు వచ్చారు భారీవెంట ఫ్రెంచిరాయబార కార్యాలయంలోని సాంస్కృతిక విషయాల సలహాదారు శ్రీమార్సెల్ భోర్లీ ఆయన సతి, శ్రీమాంగ్ శ్రీమతి మాంగ్ కూడ వచ్చినారు ఈబృందం 21-2-1962 న తిరిగి ఢిల్లీవెడతారు.

4వ సంయుక్త వారం

పద్మిని పిక్చర్స్ వారి:

గాలిమేడలు

తా: ఎస్. టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, రమణారెడ్డి, బాలసరస్వతి, నాగయ్య, రాజసాల, రమాదేవి, జయంతి, ఎమ్. వి. రాజమ్మ.

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు

సంగీతం: టి. జి. లింగప్ప

ప్రభాత్ - హైద్రాబాద్. ఆటలు: 3-00, 6-15, 9-30

అలంకార్ - సికింద్రాబాద్. ఆటలు: 6-15, 9-30.

రామా వరంగల్ — మోహన్ నిజామాబాద్

—విజయ రిలీజ్.



హైద్రాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

మంగళవారం ఫిబ్రవరి 20

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడనుండి కిలే), 6-55 కార్యక్రమవివరణ. 7-00 తె-వా, 7-15 సంగీతశిక్షణ (విజయవాడనుండి కిలే). 7-30 విజయవాడవలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 సి. ఎస్. రామలింగం: సితార్, 8-45 ప్రసార సమాప్తి

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 ఎం. వి. సంపత్కుమార్ గీత్, భజన్, 1-15 డి. శంకర బాయ్: ఖయాల్ భీమ్‌పలాసి. 1-30 వాద్య గోష్ఠి: నిలయ విద్వాంసులు. 1-50 తె-వా. 2-00 హైద్రాబాద్ బి వలె 2-10 ఉ-వా. 2-20 హైద్రాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు' 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 సాహిత్య నందిని చారిత్రక కావ్యాలు ప్రసంగము డా॥ బి రామరాజు 6-30 నగరవాణి, 7-00 తె-వా. 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 సుగమ్ సంగీత్. 7-45 రేడియో వార్తావాహిని 7-55 విరామ సంగీతం, 8-00 ప్రసంగం (ఉర్దూ) మూలం: కె. ఎమ్. మున్షి. 8-10 విరామ సంగీతము. 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు. 8-25 విరామ సంగీతం. 8-30 పి కుప్పుస్వామి: వయొలిన్. 9-00 అం-వా. 9-15 ఉ-వా. 9-30డి శంకరాబాయ్: ఖయాల్ పూరియా. 9-45 సాంఘిక సంక్షేమ దినం, ప్రసంగం 10.00 సి.ఎస్. రామలింగం సితార్. 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

నేటి రాత్రి

లైట్ ఆఫ్ ఏషియా ఫిల్మ్స్:

మాయ

తా: దేవానంద్, మాలా సిన్హా, జయంత్, లలితా పవార్. ముబారక్, ఆగ, సుందర్, హెలెన్. ప్రఖ్యాత స్పానిష్ నృత్యతార మరియా అంగిలిక.

నిర్మాత, దర్శకుడు: డి. డి. కాశ్యప్.

సంగీతం: సలీల్ చౌదరి.

లిబర్టీ హైద్రాబాద్. — **ప్రకాష్** మంగళ్‌హాట్

మినర్వా సికింద్రాబాద్

అన్నితియేటర్లలోను ప్రతిరోజు 9 ఆటలు: 3-30, 6-30, 9-30

—రూపం పిక్చర్స్ విడుదల.

జార్జిటౌనులో 24 భవనాల దగ్ధం : దోపిడి

బ్రిటిష్ సేనలువచ్చి పరిస్థితులను అదుపులోకి తెచ్చిన వైనం

జార్జిటౌన్, ఫిబ్ర 18

నిన్న జార్జిటౌనులో నూరు మందికిపైగా అరెస్టు చేయబడ్డారు. వీరందరిపై మొన్నటి అల్లరుల సందర్భంగా దోపిడీ జరిపినట్లు ఆరోపణలున్నవి. ప్రస్తుతం పరిస్థితులు అదుపులోకి తేబడినవి.

బ్రిటన్ సైనికుల రాకవల్ల దోపిడి ఆరికట్టబడింది- బ్రిటన్ సైనికులు, బ్రిటిష్ గయానా పోలీసు నగరంలోని ముఖ్యస్థలాలలో కావలాయున్నారు-

జార్జిటౌన్ వ్యాపార కేంద్రం చాలావరకు అగ్నికాహుతైంది- మధ్యరాత్రికిగాని మంటలదుపులోకి రాలేదు- దీని ఫలితంగా యెందరో నిర్వాసితులయ్యారు- పలువురు నిరుద్యోగులుగా మారారు- మధ్యరాత్రివరకు 24 భవనాలు దగ్ధమైనాయి-

ప్రదర్శనల సమయంలో గాయపడిన వారి చికిత్సలలో డాక్టర్లు, నర్సులు అవిరామంగా కృషిచేయుచున్నారు- ఇద్దరు పోలీసుఅధికార్ల పరిస్థితి ప్రమాదకరముగా వుంది-

మొన్నటి ప్రదర్శనలకు ప్రతి ప్రదర్శనలు జరుపగూడదని డా॥ ఛడ్డీజగన్ తన అనుయాయులను రేడియోద్వారా అభ్యర్థించారు-

బ్రిటిష్‌గయానా గవర్నర్ రేడియో ద్వారా ఒక ప్రకటన చేస్తూ ప్రకటించబడిన అత్యవసరపరిస్థితివల్ల రాజ్యాంగం సస్పెండు చేయబడిందని, దేశపాలనను తాను స్వీకరించానని భావించగూడదన్నారు-

డా॥ ఛడ్డీ జగన్ నూతన బడ్జెట్‌కు వ్యతిరేకంగా 6 రోజుల క్రితం ప్రారంభమైన ప్రదర్శనలు తీవ్రరూపం దాల్చాయి- పోలీసు కాల్పులుకూడ జరిపింది- తత్ఫలితంగా 6 గురు మరణించారు- పలువురు గాయపడినారు-

.....

ఇండియాకుభద్రతా మండలిలో శాశ్వత ప్రాతినిధ్యం

బ్రిటిషు లేబర్ పార్టీ నాయకుని పునరుద్ఘాటన

న్యూయార్క్, ఫిబ్రి 18

భద్రతామండలిలో భారత దేశం శాశ్వతప్రతినిధిగా ఉండాలని తాను ఇంతకుముందుచేసిన సూచనను బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు గెయిట్ స్కెల్ నిన్న యిచట విలేఖరులసమావేశంలో పునరుద్ఘాటించారు.

భద్రతామండలి శాశ్వతప్రతినిధిగా భారతదేశంఉండాలని నేను యింతకుముందే ప్రతిపాదించాను. కాని నిబంధనల మార్పునకై ఉన్న యిబ్బందులు నాకు తెలుసు. ఈ విషయాలపై ఏకాభిప్రాయాన్ని కలిగించుట కూడ కష్టతరమే అని ఆయన అన్నారు.

ప్రస్తుతం బ్రిటన్, అమెరికా, రష్యా ఫ్రాన్స్, కొమింగ్‌టాంగు చైనాకు శాశ్వత ప్రాతినిధ్యముంది. మిగతా 6 గురు ఎన్నుకోబడుతారు. భారత దేశానికి ప్రాతినిధ్యం లభించుటకు సమితి ఛార్టర్‌లో మార్పు రావాలి. చైనా గుర్తింపబడనంతవరకు ఛార్టర్ మార్పునకు రష్యాఅంగీకరించదు అని ఆయన చెప్పారు.

చైనాకు ప్రాతినిధ్యము ఉండాలి, యే నిరాయుధీకరణ. ఒడంబడికలో నయినా అది ఉండాలని కెన్నడీచేసిన సూచనతో తాను ఏకీభవిస్తున్నానని గెయిట్ స్కెల్ అన్నారు.

గోవా చర్య విషయంలో భారత దేశాన్ని దూషిస్తూ పోర్చుగల్‌ను దూషించకుండుట తెలివితక్కువైన పని అని గెయిట్ స్కెల్ చెప్పారు.

— —

జాతీయ వ్యవసాయ ప్రదర్శనంలోని ఆంధ్రప్రదేశ్ పెవిలియన్

హైద్రాబాద్, ఫిబ్ర 18

మద్రాసులోని జాతీయ వ్యవసాయ ప్రదర్శనంలో యేర్పాటు చేయబడ్డ ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌ను యీనెల 11 న 24,401 మంది ప్రేక్షకులు తిలకించారు.

.....

మహారాష్ట్రలో కాగితం ఫ్యాక్టరీలు

బొంబాయి, ఫిబ్ర 18

మహారాష్ట్రలో మూడు కాగితం ఫ్యాక్టరీలు త్వరగా స్థాపింపబడుతాయని అధికారికంగా ప్రకటించబడింది వీనిలోరెండు అహ్మద్‌నగర్ జిల్లాలో ప్రవరా నీటి విభాగంలో ఏర్పరచబడుతవి.

జర్మనీనుండి నల్ల పింగాణీ చీనా సామగ్రి

'పోర్సిలీన్ నోయరు' పై విదేశముల మక్కువ

నెల్లు ఫిబ్రవరి 18

పశ్చిమ జర్మనీ పింగాణీ చీనా సామగ్రి పరిశ్రమయందు గణనీయమైన అభ్యుదయము సాధించినట్లు రోజెనాల్ ప్రముఖ పింగాణీ ఉత్పత్తి సంస్థ నెల్లు, దక్షిణ జర్మనీ ప్రకటించెను. ఈసంస్థకు చెందిన ప్రయోగశాలలో రసాయనిక పరిశోధకాలు కృషి సాగించి చివరకు నలుపు పింగాణీని సాధించారు ఈక్రొత్త పింగాణీ పదార్థమునుండి కంటె దీనినుండి అతి పలుచని సామగ్రి తయారు చేయవచ్చును యూరపుఖండములలోనున్న పింగాణీ కర్మాగారములలో రోజెనాల్ సంస్థ ఒకటి. ఇంగ్లండులోని వెడ్జువుడ్, ఫ్రాన్సులోని సెవరీస్, డేనిష్ రాయల్ పింగాణీ కర్మాగారము, జర్మనీలోని ఇతర సంస్థలు ఈ రోజెనాల్ కూడా చెందినది

సరదాకుగాను పింగాణీ సామగ్రి సేకరించువారు ప్రపంచమునలుమూలలనుండి రోజెనాల్ తయారుచేయుచున్న నల్ల పింగాణీ సామగ్రికై ఎదురుచూస్తున్నారు ఈ నల్ల పింగాణికి "పోర్సెలీన్ నోయరు" అని నామకరణము చేశారు. నిజానికి ఈ పింగాణీ పదార్థమంతా నలుపుగానే ఉంటుంది. నలుపుంగుపూత, పెట్టెవది మాత్రంగాదు అదైనా ప్రత్యేకముగ నిర్మింపబడిన కొలుములో ఏవో కొన్ని నిర్దిష్టరంగు పదార్థాలు అత్యధిక ఉష్ణోగ్రతలకు గురిచేయుటవల్ల ఈ నలుపు పింగాణీ తయారైనట్లు రోజెనాల్ నిపుణులు చెబుతున్నారు.

ఈఉపజ్ఞ పింగాణీ కళాకారులకు కొత్త అవకాశము కల్పించింది యీ నలుపు పింగాణికి అతి సలీల సొగసు నిచ్చుటకు ప్రఖ్యాత ఫిన్లాండు కళాకారుడు టిపియో విల్‌క్విస్ మేజా అలంకరణలు, పాత్రిలలో క్రొత్త నమోనాలు తయారుచేస్తున్నాడు. ఈ క్రొత్త నలుపు పింగాణీ సామగ్రిని ప్రత్యేక ప్రదర్శనము నొకదానిలో ప్రజలకు చూపించారు. విదేశములలో ఈనలుపు పింగాణీని తయారుచేయడానికి లైసెన్సు పద్ధతి క్రియా ప్రయత్నాలు సాగుతున్నాయి.

(యు.పి.ఎస్.)

బహుమతి బాండుల ఏడవ లాటరీ

హైద్రాబాదులో "జి", "ఎఫ్" వరుసలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

భారతప్రభుత్వ బహుమతిబాండుల ఏడవ లాటరీ 1962 మార్చి 1 వ తేదీన క్రింద పేర్కొన్న 14 కేంద్రాలలో జరుగుతుంది.

రు. 100 ల విలువైన బాండులు:

బొంబాయి ఇ, హెచ్ యు, కలకత్తా బి, జె. యమ్, క్యూ ఢిల్లీ, న్యూఢిల్లీ సి, యన్. మద్రాసు కె. ఎల్, టి. డబ్ల్యు. బెంగుళూరు డి, నాగపూర్ ఎఫ్. లక్నో ఎ. పాట్నా యస్. హైదరాబాదు జి. అహమ్మదాబాద్ ఆర్.

రు. 5 ల విలువైన బాండులు:

బొంబాయి ఎస్, ఎ హెచ్. ఎడి. ఎయు. కలకత్తా ఎడి, ఎజె. ఎవి. ఎఆర్. ఢిల్లీ, న్యూఢిల్లీ ఎకె. ఎక్యూ. మద్రాస్ ఎడబ్ల్యూ. ఎఎక్సు. ఎవై. ఎజెడ్ బెంగుళూరు ఎస్. నాగపూర్ ఎయస్, లక్నో ఎఎఫ్, పాట్నా ఎబి. త్రివేండ్రమ్ ఎ ఎల్. హైద్రాబాద్ ఎఇ. అహ్మదాబాద్ ఎ యమ్. జయపూర్ ఎ ఎ కోయంబత్తూరు ఎ వి. చండిఘర్ ఎజి.

ఆయా కేంద్రాలలో యీలాటరీ ఎక్కడ జరుగుతుందో తరువాత ప్రకటిస్తారు.

.....

రమ్జాన్ సందర్భంగా దుకాణాల చట్టం నిబంధనల సడలింపు

హైద్రాబాద్, ఫిబ్ర 18

1951 ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) దుకాణాల చట్టంలోని 7 వ సెక్షన్ యొక్క 1వ సబ్ సెక్షన్, 10 వ సెక్షన్, 11వ సెక్షన్ యొక్క 1వ సబ్ సెక్షన్, 18వ సెక్షన్ యొక్క 1వ సబ్ సెక్షన్, 15వ సెక్షన్ అమలులో ఉన్న ప్రాంతాలలో 1962 ఫిబ్రవరి 18వ తేదీ నుండి మార్చి 7 వ తేదీ వరకు (రెండురోజులుకలుపుకొని) రంజాన్ పండుగ సందర్భంగా దిగువ మరకతులకు లోబడి పైనిబంధనల అమలును ప్రభుత్వం తాత్కాలికంగా నిలుపుచేసింది.

1. మధ్యరాత్రి 12-00గంటలతర్వాత పనుచేతాణంగాని వ్యాపార సంస్థగాని తెరచియుంచరాదు. 2. చట్టనిబంధనల ననుసరించి నిర్ణీత సమయాన్ని మించి పనిచేసినవారలకు అధికవేతనం ఇవ్వాలి 3. వారాంతపు సెలవులలో పనిచేసిన వారికి తిరిగి సెలవులు ఇవ్వాలి.

(యు.పి.ఎస్.)

జీవితమంతా దినదిన గండం

బాంబులను నిర్వీర్యము చేయుట

హాంబర్గు, ఫిబ్ర 18

వాల్తరు మెర్జు జర్మనీలోని ప్రాంత మందున్న హేన్సీటిక్ నగర వాసులకు తలలో నాలుకవంటివాడు. వయస్సు 55 సం.లు. మెర్జు స్వహస్తములతో 4810 బాంబులను ఏరి నిర్వీర్యము చేసినాడు. ప్రతిసారి గండమే అయినప్పటికి అతనికి ప్రజలను రక్షించుట మంటే చాల యిష్టము. మెర్జు అతి నిరాడంబరుడు ఇరవైలక్షల జనాభాగల ఈ నగర పాలక సంఘాధ్యక్షులు లార్డు మేయరు మెర్జు నాహ్వానించి సన్మానించెను.

అసలు వాల్తరు మెర్జు ఇంజనీరు. కాని ప్రపంచ యుద్ధ సమయంలో బాంబులవంటి మందుగుండు సామగ్రిని నిర్వీర్యం చేయడంలో నిమగ్నం కావల్సి వచ్చింది. యుద్ధానంతరం బాంబులను ఏరి వాటిని నిర్వీర్యంచేసే దళానికి అధికారి అయ్యాడు. యుద్ధం జరుగుతున్నన్నాళ్ళు ఈయన అనుచరులు మందుగుండు సామగ్రిని ముట్టమని శపథము చేశారు. కాని వారు ఆ అభిప్రాయము మార్చుకోవాల్సి వచ్చింది. యుద్ధ విరమణ అయిన వారంలోనే ఒక్క హాంబర్గు పట్టణములోఅనేకమంది బాలబాలికలు అకస్మాత్తుగా అదుకుంటూ మందుగుండు సామానుపేలి ప్రాణాలుకోల్పోయారు. ఆరోజుల్లో అక్కడక్కడ పడిఉన్న మందుగుండు సామాను గూర్చి పోలీసులకు రిపోర్టులు వచ్చేవి. ఆ విషమ పరిస్థితులలో తక్షణం మెర్జు అతని అనుచరులు హాంబర్గు బాంబు ఏరే దళమును రూపొందించారు. అప్పటినుండి ప్రతిరోజూ బండ్ల నిండా అంతకుముందు పేలకుండా నిద్రాణంలోనున్న మందుగుండు సామగ్రిని, బాంబులను ఏరి వాటిని నిర్వీర్యముచేసి ప్రాణ భయము నుండి కాపాడ సాగిరి. ఆదిలో ఈ కార్యక్రమము 1945 డిశంబరులోనే అయిపోవచ్చునని కొన్నారు. కాని యధార్థస్థితి మరొకటి యగుటచే ఈ కార్యక్రమము పదహారేళ్ళు బాంబులను ఏరే దళాధికారి మెర్జు పని నుండి విరమించు సమయం 1962 వరకు నిర్విఘ్నముగా కొనసాగించవలసి వచ్చింది. అయినప్పటికి ఈ దళము పనిమాత్రం ముందుకూడ క్రొత్త కాపుకునితో సాగిస్తుంది. ఇంకను భవన నిర్మాణము నందు మందుగుండు సామాను, విమాన విధ్వంసక పదార్థములు ఉపయోగించుట కద్దు. దీనికి కారణము ప్రజకు అపాయమని తెలియక పోవడమే. కావున నిర్వీర్యము చేయవలసిన పేలుడు సామగ్రి అప్పుడప్పుడు కన్పడుతూనే ఉంది.

"టైమ్ ఫ్యూజ్" అంటే బాంబులలో ఉండే క్లిష్ట యంత్ర తంత్రము. సాధారణంగా అది రసాయనికంగా గాని, యాంత్రిక సూత్రముపై కాధారముగాగాని పనిచేస్తాయి. ఇవియే గడ్డు సమస్యలై మెర్జును చాల అవస్థపెట్టినవి. అందులోనూ "టైమ్‌ఫ్యూజ్" లో రకాలు 400. ఒక్కొక్కప్పుడు మెర్జు సరియైన సమస్యా పరిష్కారము ఊహించేవాడు. అప్పుడప్పుడు తుర్కిటిలో జరిగే అపాయాన్ని తప్పించుకొనేవాడు.

బాంబులను గూర్చి, ఫ్యూజులను గూర్చి మెర్జుకు ఉన్న అసమాన పరిజ్ఞానమే అతని ప్రాణాన్ని కూడ నిలబెట్టింది. గంభీరమైన విదారక ధ్వని వల్ల అతనికి చెవుడు కూడ వచ్చింది. నిజానికి మెర్జు చాల అదృష్టవంతుడని చెప్పాలి- ఎందుకంటే యుద్ధం ఆఖరైన నాటినుండి బాంబులు ఏరి బ్రతికి ఉన్నవాడు మెర్జు ఒకడే! బాంబులను ఏరడంలో కృషిచేసి ప్రాణాలు కోల్పోయిన నిజానికి మెర్జు చాల అదృష్టవంతుడని చెప్పాలి- ఎందుకంటే యుద్ధం ఆఖరైన నాటి నుండి బాంబులు ఏరి బ్రతికి ఉన్నవాడు మెర్జు ఒక్కడే- బాంబులను ఏరడంలో కృషిచేసి ప్రాణాలుకోల్పోయిన మందికి స్మారక చిహ్నంగా నొక దానిని బెర్లిన్ నగర వాసులు వ్యవస్థాపించారు- అయితే అతనికి ప్రాణభీతిలేదనియే చెప్పాలి- ఇప్పటికి బాంబులన్నింటిని ఏరివేయడం పూర్తి అయింది- వాల్తరు మెర్జుచేసిన మానవ కల్యాణ కృషికి మెచ్చుకొని హాంబర్గు నగర పాలకాధ్యక్షులు డాక్టరు సెవర్మాన్ అతనికి హాంబర్గు పతకమును బహూకరించి సన్మానము చేసిరి- ఇట్టి బహూకరణకు అత్యంత గణనీయులైన సాహసికులే అర్హులు- అది మెర్జుకు దక్కడంముదావహం-

(యు.పి.ఎస్.)

అలారం గొలుసుల దుర్వినియోగం

తొలగింపునకు ఆగ్నేయ రైల్వే అధికారుల కృషి

కలకత్తా, ఫిబ్ర 18

గత సంవత్సరం డిసెంబరు 31 వ తేదీతో పూర్తి అయిన ఆఖరు మూడు మాసాలలో 1,322 పర్యాయములు ఆగ్నేయ రైల్వేకు చెందిన రైళ్ళలోని అలారం గొలుసును దుర్వినియోగ పరచబడ జరిగింది- ఈ సంవత్సరం మొదటి మూడు మాసాలలోనే ఇప్పటికి 911 సార్లు రైళ్ళలోని అలారం గొలుసును లాగటం తటస్థించింది- దీనిదృష్ట్యా యీ నేరాల సంఖ్య 45 శాతానికి పెరిగిందని చెప్పవచ్చు- ఈ నేరాలు 5 అప్ 5 డౌన్ ప్యాసింజరు రైళ్ళలోని అలారం గొలుసులు తరచూ దుర్వినియోగానికి గురిఅయిన కారణాన అవి పనిచేయని స్థితిలో వున్నవి-

ఈ నేరంచేసిన వారిని గుర్తించజాలని సంఘటనల శాతం 79కి పైగావుంటుంది- అలారం గొలుసును దురుద్దేశంతో లాగినందున ఆగిపోయిన రైళ్ళ గమనపు మొత్తం 180గంటల కేగాన్ని కోల్పోవటం సంభవించింది- దీనివల్ల ఆ రైళ్ళ రాకపోకల వేళలకు అంతరాయం యేర్పడింది-

ఆగ్నేయ రైల్వే అధికారులు తమ రైళ్ళను సకాలములో నడిపించి గమ్యస్థానాలకు చేర్చే విషయంలో తగినంత కృషిచేస్తున్నారు- దురుద్దేశముతో చేసే యీ దుర్వినియోగాన్ని సమూలముగా తొలగించుటకై తగు చర్యలు తీసుకొనుటకు రైలు ప్రయాణీకుల సహకారాన్ని వారు అభ్యర్థిస్తున్నారు.

ప్రయాణీకులకు బెడ్డింగులు సరఫరా యేర్పాట్లు

బాగపూరుమీదుగాను, అలహాబాదుమీదుగాను, బొంబాయిపోవు మెయిలు రైళ్ళు ఢిల్లీ, అమృత్‌సర్ మీదుగా ప్రయాణించే మొదటి తరగతి ప్రయాణీకుల పడకలకుపయోగపడే బెడ్డింగులు సరఫరా చేసేబాధ్యతను ఆగ్నేయ రైల్వేస్వంతం తూర్పు రైల్వే వచ్చే నెల 1 వ తేదీన స్వీకరిస్తుందని ఆగ్నేయరైల్వే పౌర సంబంధాలశాఖాధికారి ప్రకటించారు- ఈ బెడ్డింగులు సెట్లు హౌరారైల్వేస్టేషన్‌లోని బెడ్డింగులు సరఫరాచేయు గుమాస్తావద్ద వుంచబడతాయని వీటికి నిర్ణయించబడ్డ రూ- 3లు అద్దె ఛార్జీలలో మార్పు యేమీ చేయలేదని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు-

మిర్యాలగూడాలో ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్

మిర్యాలగూడా, ఫిబ్ర 18

డివిజనల్ లెవల్ పంచాయతీ సెమినార్ వచ్చేనెల 3 వ తేదీనుంచి 5వ తేదీవరకు మిర్యాలగూడాలో నిర్వహించబడుతుంది. ఇదే సమయములో ఇక్కడ పారిశ్రామిక వస్తు ప్రదర్శనం కూడా యేర్పాటు చేయబడుతుంది. ఈ ఎగ్జిబిషన్‌లో జరిగే కార్యక్రమాలలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయి.

గ్రామసహాయకుల శిక్షణ శిబిరం

గ్రామసహాయకుల శిక్షణ శిబిరం మిర్యాలగూడా సమితి పర్యవేక్షణలో మిర్యాలగూడాలో యీనెల 12 వ తేదీనుంచి 14 వ తేదీవరకు నిర్వహించబడినది. ఈ శిబిరంలో 40 మంది మహిళలు శిక్షణ పొందారు.

సమితి అధ్యక్షులు శ్రీ సీతారామరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. స్థానిక ఆర్.డి.ఓ; శ్రీ కె.వి. భూపాల్ రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీమతి దైవమ్మ సభికుల నుద్దేశించి ప్రసంగించారు. బ్లాక్ విస్తరణాధికారులు క్యాంపులో శిక్షణ పొందుతున్న మహిళలకు వివిధ అంశాలను వివరిస్తూ ఉపన్యసించారు. స్థానిక మహిళా మండలి అధ్యక్షురాలు ముఖ్యసేవిక కుమారి జి. ఎస్. సుశీల యీ శిబిరాన్ని యేర్పాటు చేశారు.

మెయిలు బండ్లలో ప్రయాణించే మొదటి తరగతి ప్రయాణీకుల పడకలకుపయోగపడే బెడ్డింగు సెట్లు సరఫరా చేసేబాధ్యతను ఆగ్నేయ రైల్వేస్వంతం తూర్పు రైల్వే వచ్చే నెల 1 వ తేదీన స్వీకరిస్తుందని ఆగ్నేయరైల్వే పౌర సంబంధాలశాఖాధికారి ప్రకటించారు- ఈ బెడ్డింగు సెట్లు హౌరారైల్వేస్టేషన్‌లోని బెడ్డింగులు సరఫరాచేయు గుమాస్తావద్ద వుంచబడతాయని వీటికి నిర్ణయించబడ్డ రూ- 3లు అద్దె ఛార్జీలలో మార్పు యేమీ చేయలేదని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు-

స్థాపితం 1920

రెడ్డి అండ్ కో., రిజిస్టర్డ్

గోపాలపురం. తూ॥గో॥ జిల్లా

కుర్రు బాల్మి మేహాపాడు

శాస్త్రీయ

వగైరా చర్మ, సుఖ, స్త్రీల కుసుమ వ్యాధులకు గ్యారంటీ చికిత్స

ఆయుర్వేద ఔషధములు లభించును.

REDDY & CO. (REGD) GOPALAPURAM. E.G.Dt. (A.P.)

కేటలాగు సలహా ఉచితము.

మా బ్రాంచి ఆఫీసు: 8560. కింగ్స్‌వే. సికింద్రాబాద్.

ప్రకటన

దేశములో మెట్రిక్ పద్ధతి అమలు జరిపినందున 30-1-1962 నుండి నీటి సప్లయి కొరకు దిగువ పద్ధతిన/రేట్లు అమలు జరుపవైనది.

1. ప్రస్తుతముగల అన్ని వాటర్ మీటర్లు (గ్యాలన్లలో రిజిష్టరయినవి) పూర్తిగా అయిపోయే వరకు ఉపయోగించవచ్చును. అటు తరువాత తిరిగి వాటర్ మీటర్లు వుంచుటకు లేక కంటోన్మెంట్ బోర్డు చే మూతన ప్రయివేటు కనెక్షన్లు యివ్వవలసిన యెడల. వాటర్ మీటర్లు లిట్టర్లలో మాత్రమే యివ్వబడును

2. వాటర్ మీటర్లు మెట్రిక్ కొలత (లిట్టర్లలో) రిజిష్టరయి నీరు సప్లయి చేయబడినప్పుడు 0/0 లిట్టర్‌కు 16 న. పై నీటి ఛార్జీలు చేయబడును.

3. పైన పేర్కొనబడిన సమాచారము ప్రయివేటు నీటి కొనుగోలుదార్లకు మరియు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నివాసులందరికి తెలియజేయునైనది.

(కంటోన్మెంట్ బోర్డు తీర్మానము నెం. II (9) తేది. 30-1-1962 అధికార పూర్వకముగా)

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు
తేది. 9-2-1962

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
సికింద్రాబాద్ కంటోన్మెంట్
(ఎన్. ఎస్. గిల్)

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయడమేమనగా మహబూబ్‌నగర్ డివిజనల్ తుర్కి ఆకుల వేలము యీనెల్లు 1962 సం॥ శాలివాహన ఒకే సంవత్సరపు ముద్దతుతో మరి యితర 3 రకే మామిలాలు 1962 సం॥ మునకైనవి 1962 సం॥ ము ఫిబ్రవరి 26 మరియు 27 తారీఖులు రోజు మరియు మంగళ వారములలో ఉదయం 11 గంటలకు ఫారెస్టు డివిజనల్ ఆఫీసు మహబూబ్‌నగర్ యందు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ గారిచే వేలము చేయబడును.

అమ్మబడు మామిలాల వేలము వివరములు విడిగా వెలువడినవి.

మహమ్మద్ రఫీయుద్దీన్

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, మహబూబ్‌నగర్

ఇల్లు వేలం ప్రకటన

4వ అడిషనల్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, హైద్రాబాద్‌లో

ఇ. పి. నెం॥ 88వ 1961 సం॥

అహల్యాబాయి ... డిక్రీదార్

అమృతరావు ... జాకీదార్

డిక్రీ అమలుకై అమృతరావు రెండుతట్టుల ఇల్లు నెం॥ 3-3-865, ఖుర్రీగూడ, సుల్తాన్‌బజారు, హైద్రాబాదు 24-2-1962 పం॥ 12 నుండి కోర్టు ఆవరణలో వాజిబ్‌చే వేలం వేయబడును. కావలసినవారు కొనవచ్చును. వివరములు అడ్వొకేట్‌నుండి పొందవచ్చును. సర్కారి ధర రూ. 20,000/-

కోర్టు ఆదేశాను సారము

ఎల్. కె. శ్రీనివాసరావు (అడ్వొకేట్)

4-5-430 సుల్తాన్‌బజార్, హైద్రాబాద్.

16వ సంయుక్త వారం:

అన్నపూర్ణా వారి:

ఐద్దరు మిత్రులు

దీపక్ మహల్ — రాజేశ్వర్

హైద్రాబాద్. — సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30 — ఆటలు: 6.00, 9-30

శ్రీనివాస్- వరంగల్. —నవయుగ రిలీజ్

4వ మహత్తర సంయుక్త వారము

బుద్ధా పిక్చర్స్

పాపపరిహారం

(తెలుగు)

తా॥ శివాజీగణేశన్, తెమినీగణేశన్, నాగయ్య, టి. ఎస్. బాలయ్య, ఎం. ఆర్. రాధ, సావిత్రి, దేవిక, ఎమ్. వి. రాజమ్మ, ఎస్. ఆర్. జానకి.

రాహత్ మహల్ & **రీగల్**

ముషీరాబాద్. — ఖైరతాబాద్.

Bahar) ఆటలు: 6-15 9-30.

మహాత్మాగాంధిజీ నడిపిన సమరగాథ!

జగ్గయ్య సమర్పించు — జాగృతి చిత్ర

పదండి ముందుకు

దర్శకత్వం: వి. మధుసూదన్ రావు.

నటీనటులు:- జమున, జగ్గయ్య, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి, కాంతారావు, మాస్టర్ రమేష్ గెస్టు ఆర్టిస్టులు:- ఎస్. వి రంగారావు, నాగయ్య, సి. ఎస్. ఆర్, రాజసులోచన.

సంయుక్త 8వ వారము!

సాగర్ - హైద్రాబాద్ ★ **చిత్రా** - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం. — ఆటలు:- 6-00, 9-30.

మరియు **జైహింద్ టాకీస్**- సూర్యాపేటలో కూడ నడుచుచున్నది. —వాణి రిలీజ్.

వర్తమాన దేశాలు ఆహారనిల్వల ఉపయోగం

ఎఫ్. ఏ. ఓ. ఏర్పాటు చేసిన 20 దేశాల ప్రభుత్వ ప్రతినిధుల కమిటీలో సంగతులు

రోమ్, ఫిబ్రవరి 18

వర్తమానదేశాలలో ఆర్థిక, సాంఘిక అభివృద్ధి కృషిని శీఘ్రతరచటానికి అధికారాన్ని ఉత్పత్తిచేసే దేశాలలోని అదనపు ఆహారనిల్వలను ఎట్లా ఉపయోగించుకోవాలో చర్చించే నిమిత్తం 20 దేశాల ప్రతినిధులు ఈ వారం ఇక్కడ సమావేశమయ్యారు.

10 కోట్ల డాలర్లు కిమ్మతు చేసే ప్రపంచ ఆహార సరఫరాకు సంబంధించిన మూడేళ్ళ కార్యక్రమాన్ని చర్చించటానికి సమితి ఆహార వ్యవసాయసంస్థ (ఎఫ్. ఏ. ఓ) 20 దేశాల శాలూకు ప్రభుత్వ ప్రతినిధుల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

ఈ ఎఫ్. ఏ. ఓ. ఆహార కార్యక్రమాన్ని అమెరికా ప్రతిపాదించింది సమితి సర్వప్రతినిధిసభ గత డిసెంబర్‌లో దీనిని ఆమోదించింది.

ఇప్పటికప్పుడే అమెరికా తలపెట్టిన "శాంతికి ఆహారం" కార్యక్రమంక్రింద 104 దేశాలలోని 6 కోట్ల 40 లక్షల మందికి అమెరికా ఆహారం సరఫరా అయింది.

ఎఫ్. ఏ. ఓ. కార్యక్రమం క్రింద అత్యవసర పరిస్థితులలో ఆహారము సరఫరా చేయటానికి ప్రపంచంలో ఆకలిబాధ తీర్చటానికి బడిపిల్లల మధ్యాహ్న భోజన వసతులు చేయటానికీ, ఆయా దేశాలలో ఆర్థిక సాంఘిక అభివృద్ధి కృషిని శీఘ్రతరచటానికి కృషిజరుగుతుంది.

సోమవారంనాడు జరిగిన ఈకమిటీ తొలి సమావేశంలో ఎఫ్. ఏ. ఓ. సెక్రెటరీ- జనరల్ బి. ఆర్. సేన్ మాట్లాడుతూ, యీ ప్రపంచ ఆహార కార్యక్రమాన్ని సరైన దృక్పథంలో పరిశీలించాలి. ఈ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు జరపటానికి అందుకు తగిన మార్గాలు అన్వేషించటానికి దీని తొలిదశలో ఆలోచనలు జరుపవలసి ఉన్నది" అన్నారు.

వర్తమాన దేశాలలో ఉత్పత్తి పెంచటం, అంతర్జాతీయ వ్యాపారానికి రక్షణలు కలిగించటం యీ సమావేశములో చర్చించవలసిన ముఖ్యాంశాలు అన్నారు శ్రీ సేన్.

ఈ కమిటీ ప్రారంభ సమావేశంలో ఉరుగ్వే ప్రతినిధి శ్రీ జూరియో పాన్స్ థెయిర్మన్‌గానూ, ఇండోనీషియా ప్రతినిధి శ్రీ ఎస్. హెచ్. ప్రభోలో వైస్ థెయిర్మన్‌గానూ ఎన్నికయినారు. ఈ కమిటీ సభ్య దేశాలు అర్జెంటీనా, బ్రెజిల్, కెనడా, ఫ్రాన్సు, ఘనా, ఇండియా, ఇండోనీషియా, నెదర్లాండ్స్, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, అమెరికా, ఆస్ట్రేలియా, కొలంబియా, డెన్మార్క్, మొరాక్కో, న్యూజీలాండ్, నైజీరియా, పాకిస్తాన్, తాయ్‌లాండ్, ఉరుగ్వే, యుగోస్లావియా.

ఈ సమావేశపు ఫలితాలను పరిశీలించటానికి ఎఫ్. ఏ. ఓ. కౌన్సిల్, సమితి ఆర్థిక, సాంఘిక కౌన్సిల్ ఏప్రిల్‌లో న్యూయార్కులో సమావేశమవుతవి.

అప్పుడే ఈ కార్యక్రమానికి అమెరికా 4 కోట్లడాలర్లు కిమ్మతు చేసే ఆహారసరకులు కెనడా 50 లక్షల డాలర్లువిలువగలసరకులు, రొక్కమూ డెన్మార్కు 20 లక్షలకు సరుకులూ రొక్కమూ వాగ్దానంచేసినవి.

జిల్లాపరిషత్తు స్థాయీ సంఘాల నిర్ణయాలు

నల్లగొండ, ఫిబ్ర 18

ఇటీవల జరిగిన నల్లగొండజిల్లా పరిషత్తుకు చెందిన వ్యవసాయ ఆహార శాఖల స్థాయీసంఘ సమావేశానికి జిల్లా కలెక్టర్ అల్లయార్ ఖాన్ అధ్యక్షత వహిస్తూ యీ జిల్లాలో సమీకృత ఎరువుల పథకం అమలుకు రూ 2 లక్షలు కేటాయించబడ్డాయన్నారు. ఈ పథకం అమలు పరచుటద్వారా దొరువులు ఉత్పత్తిని అధికం చేయడానికి రైతులకు కేటాయించిన యీ మొత్తంనుంచి అప్పులు మంజూరు చేయబడతాయని ఆయన తెలియచేశారు. మామూలు చిన్న నీటివనరుల పథకం జిల్లాలో అమలు పరచడానికి రూ 1.6 లక్షలు యివ్వబడ్డాయని యీ మొత్తంతో 293 మరమ్మతు పనులు యింకా పరకు నిర్వహించబడ్డాయని కలెక్టరు వివరించారు.

గుడిపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రతిపాదనకు స్థాయీ సంఘ అమోదం

జిల్లా పరిషత్తుకుచెందిన ఆర్థికపన్ను విధింపునకు సంబంధించిన స్థాయీ సంఘ సమావేశానికి జిల్లా కలెక్టరు అధ్యక్షత వహించారు. సమావేశంలో దేవరకొండ సమితికిచెందిన గుడిపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెలకొల్పి దానిని నిర్వహించుటకు సభ్యులు అమోదాన్ని తెలిపారు.

6 పడకలుకల వార్డుగల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నెలకొల్పుటకు గుడిపల్లి గ్రామస్థులు రూ 10 వేలు 2 యకరాల నివేశన స్థలాన్ని విరాళముగా యిచ్చారని కలెక్టరు అల్లయార్ ఖాన్ సభ్యులకు తెలియజేశారు.

విద్య ప్రజారోగ్యశాఖల స్థాయీ సంఘం, జిల్లాలోని వివిధ సమాజాభివృద్ధి బ్లాకులలో 18 గ్రామీణ వైద్యశాలలను 18 గ్రాంటు సహాయంతో నిర్వహించబడే వైద్యశాలలను యేర్పాటు చేయవలసిందని ఇండియన్ మెడిసిన్ శాఖను కోరనిశ్చయించింది.

పంచవర్ష ప్రణాళికశాఖ ప్రాంతీయాధికారి నల్లగొండ రాక

భారతప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక శాఖ ప్రాంతీయాధికారి శ్రీ వెంకోబరావు యీనెల 15 న నల్లగొండజిల్లా సమాచారశాఖ కేంద్రాన్ని సందర్శించారు. జిల్లాలోని ప్రచార కార్యక్రమాలను గురించి పౌరసంబంధాల శాఖాధికారితో ఆయన చర్చలు జరిపారు.

ప్రాంతీయాధికారి సమాచారశాఖ కేంద్ర కార్యాలయంలోని ప్రణాళికలకు చెందిన వివిధ ఛాయాచిత్రాలను చార్టులను మ్యాపులను బొమ్మలను తిలకించారు.

.....

తాండూరులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రభృతులచే

హైదరాబాదు. ఫిబ్ర 18

కాంగ్రెస్ ఆధ్వర్యాన తాండూరులో యీనెల15న 2 వందల యెడ్లబండ్ల ఊరేగింపు జరుపబడినది. తరువాత జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి. శ్రీ గోపాలరావుఎక్బోటే, మిర్ అక్బర్ అలీఖాన్ ప్రభృతులు కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికలలో రాష్ట్ర అసెంబ్లీకి పోటీ చేస్తున్న డా॥ యం. చెన్నారెడ్డికి విజయం చేకూర్చవలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో ఆరోగ్య కేంద్రాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18

పాలెం, అమంగల్, రఘుపతిపేట, బిజ్వవల్లి, కల్వకుర్తిలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బాగా పని చేస్తున్నాయి వైద్యశాఖాధికారులు వైద్య సేవ చేయటమేగాక నిర్ణీత తేదీలలో ఆయా గ్రామాలలోని ఉపకేంద్రాలకు వెళ్ళి ప్రజలకు సేవ చేస్తున్నారు.

జాదేర్ల, కొడంగల్, అచ్చంపేట గ్రామాలలో ఒక్కొక్క చోట ఆరు పడకలతో వరుసగా రూ 26 వేలు, రూ. 35 250లు, 30 వేల రూపాయల వ్యయంతో ఆస్పత్రి భవనాలను నిర్మించారు.

హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రిలో పడకలసంఖ్యను 60 కి పెంచారు. పోతే పడకలసంఖ్యను కొల్లాపూర్ ఆస్పత్రిలో 4నుంచి 2 కి, కల్వకుర్తి ఆస్పత్రిలో 6నుంచి 20కి, మక్తల్ ఆస్పత్రిలో 4నుంచి 10కి, నారాయణపేట ఆస్పత్రిలో 10నుంచి 30కికూడా పెంచడం జరిగింది. కోసిగిఆస్పత్రిలో లోగడ 10పడకల వసతి ఉండగా ఇప్పుడు 15 పడకల సౌకర్యం ఉంది. గద్వాల, నాగర్ కర్నూలులలో పడకల సంఖ్య వరసగా 20కి, 12కి పెరిగింది.

1958-59 వ సం॥ లో కంపౌండర్ల శిక్షణా కేంద్రాన్ని మంజూరు చేశారు. దీనిలో స్టయిపెండు చెల్లించకుండా అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. 1958-59వ సంవత్సరంలో 9మంది అభ్యర్థులు శిక్షణపొందారు. ఆ మరుసటి సంవత్సరానికి 12 మంది అభ్యర్థులను శిక్షణకై ఎన్నికచేశారు.

1959-60 వ సంవత్సరంలో సహాయక మంత్రసానుల నర్సింగ్ శిక్షణ కోర్సును మంజూరుచేశారు. 13 మంది అభ్యర్థినులు శిక్షణ పొందుతున్నారు. రెండవజట్టులో మరో17మంది అభ్యర్థినులను చేర్చుకున్నారు.

కొడంగల్‌లో ఒకసహాయక క్షయ చికిత్సా కేంద్రం పని చేస్తున్నది

వనపర్తిలో ఒక క్షయ చికిత్సా కేంద్రాన్ని తెరిచారు. నారాయణపేటలో కుటుంబ నియంత్రణ క్లినికు పని చేస్తున్నది.

మహబూబ్ నగరంలోని క్షయ చికిత్సా కేంద్రంలోఎక్స్‌రేయంత్రాన్ని నెలకొల్పారు.

...—

కృష్ణన్, ఎమర్సన్‌ల మధ్య టెన్నిస్‌ఆట పోటీ

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రత్యక్ష వ్యాఖ్యానం

హైదరాబాదు, ఫిబ్రవరి 18

మెహదీ జంగ్ స్టేడియమ్‌లో 1962 ఫిబ్రవరి 19వ తేదీ సోమవారం నాడు ఆర్. కృష్ణన్, ఎమర్సన్‌ల మధ్య జరిగే ఎగ్జిబిషన్ టెన్నిస్‌ఆటపై ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుంచి ఇంగ్లీషులో ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారమవుతుంది.

వ్యాఖ్యాతలు:-శ్రీ వి. జి ఆర్. కృష్ణమ్మ, శ్రీ జి. హెచ్ దున్‌హామ్. ఈ కార్యక్రమం 19వ తేదీ మధ్యాహ్నం 3గం,45 ని.లకు హైదరాబాద్ ఏ.బిలలో రెండింటినుంచీ వినవచ్చును.

జాడోట్‌విల్లిలో సమితి సేనల నుంచు ప్రతిపాదనకు పోంబే వ్యతిరేకత

ఎలిజబెత్‌విల్, ఫిబ్ర 18

జాడోట్‌విల్లి, కొల్వెజీలో తక్షణమే సమితి సేనల నుంచాలను ప్రతిపాదనను కటాంగా ప్రెసిడెంట్ పోంబే త్రోసివేశారు.

యూరపులో పెను తుఫాను

సముద్రంపొంగి పెక్కు జర్మనీ నగరాల ముంపు

ప్యారిస్, ఫిబ్ర 18

కనీవినీ ఎరుగనిపెనుతుఫాను 175 మైళ్ళ వేగముతో నిన్న ఉత్తర యూరోపుపై వీచింది. సముద్రాలుప్పొంగి స్కాండినేవియానుండి బ్రిటన్ వరకు తీర ప్రాంతాలను రేవులను, నగరాలను తుడిచివేశాయి. పలువురు మరణించారు. వేలకొలదిప్రజలు నిరాశ్రయులయ్యారు.

హాంబర్గులో పరిస్థితి మిక్కిలిఆధ్వాన్నముగా ఉండింది. నిన్న ఉదయము వరకు 16 గురు చనిపోయినట్లు, 120 మంది గాయపడినట్లు, 41 వేల మంది నిరాశ్రయులయినట్లు తెలిసింది. హాంబర్గు, షెలెస్విగ్, హోల్‌స్టైయిన్, బ్రెమెన్, దిగువ సాక్సోనీ ప్రాంతాలు గూడ సముద్రకెరటాలకుయెన అయినవి.

జర్మనీ వాయవ్య ప్రాంతములో తుఫానుకు గురిఅయిన చోట్ల అంతా అత్యవసర పరిస్థితి ప్రకటించబడింది. ప్రభుత్వోద్యోగులు కార్మికులు, స్వచ్ఛంద సేవకులతో కూడి రక్షణ చర్యలలో పాల్గొనుటకు 8 వేలమంది వళ్ళిమ జర్మన్ సైనికులు పంపబడినారు.

బ్రెమెన్, శాక్స్ హేవెన్, విల్హెమ్ షేవెన్ మొదలగు పలుతావులందు తీరాలు కూరినవి. తుఫాను సందర్భముగా పలువురు ఇండ్లలోనే మునిగి చనిపోయారు.

దాదాపు 75 ఓడలు తుఫానుకు ఎదురొక్కనుచున్నట్లు వార్తలందాయి. స్కాట్లెండు ట్రటన్ ఉత్తరప్రాంతాల్లో శుక్రవారంతుఫానుకు 11గురుమరణించారు. యార్కుషైర్‌లో 7 గురు, షెఫీల్డులో 8 గురు మరణించారు. 60 మంది గాయపడినారు. 800 మంది నిర్వాసులయినారు, 20 లక్షలపౌనుల విలువగల ఆస్తులు నష్టమయ్యాయి.

స్విట్జర్‌లాండ్, మెడిటరేనియన్ ప్రాంతాలలో గూడా తుఫాన్ బీభత్సము చెలరేగింది.

—...

సాంఘిక సంక్షేమ దినోత్సవం

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 18

సాంఘిక సంక్షేమ దినోత్సవ సందర్భంగా 1962 ఫిబ్రవరి 19, 20వ తేదీలలో ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంనుంచి కొన్నిప్రత్యేకకార్యక్రమాలు ప్రసారమవుతాయి-

ఫిబ్రవరి 19వ తేదీ రాత్రి 7గంటల 15 నిమిషములకు శ్రీమతి మునీర్ జుహ్రి "సమాజ్ బహబూదికా దిన్" అనేవిషయముపైన ఉర్దూలో హైదరాబాదు "ఏ" నుంచి ప్రసంగిస్తారు.

ఫిబ్రవరి 20వ తేదీ సాయంత్రము 6గంటల 30 నిమిషములకు హైదరాబాదు"ఏ"నుంచి తెలుగులో"సాంఘిక సంక్షేమ దినోత్సవం" పై శ్రీమతి ఏ. శ్యామలాదేవి ప్రసంగమున్నూ, ఆరోజు రాత్రి 9 గంటల 45 నిమిషములకు ఇంగ్లీషులో "సాంఘిక సంక్షేమము" అనే పేరుతో ఇంగ్లీషులో శ్రీమతి రోడామిత్రీ ప్రసంగమున్నూ ప్రసారమవుతాయి.

నల్లగొండ జిల్లాలో పోలింగు యేర్పాట్లు

పూర్తి అయ్యాయని కలెక్టరు వెల్లడి

నల్లగొండ, ఫిబ్ర 18

నల్లగొండ జిల్లాలో జనరల్ ఎన్నికల పోలింగు నిర్వహణకు సంబంధించిన అన్ని యేర్పాట్లు పూర్తిచేయబడ్డాయని జిల్లాకలెక్టరు అల్లయార్ ఖాన్ విలేఖరులకు తెలియచేశారు.

ఈజిల్లాలో 2 లోక్‌సభస్థానాలకు 12 అసెంబ్లీసీట్లకు యీనెల 19,21,23 తేదీలలో యెన్నికల పోలింగు జరుగుతుందని ఆయన వివరించారు. జిల్లాలో ఓటర్లసంఖ్య 9లక్షలని వీరుఓటు చేయటకు వీలుగా 980 పోలింగ్ స్టేషన్లు యేర్పాటు చేయబడ్డాయని కలెక్టరు చెప్పారు. ఇక్కడి అసెంబ్లీ పార్లమెంటు స్థానాల యెన్నికల ఫలితాలు యీనెల 26,27 తేదీలలో ప్రకటించబడతాయని,25వ తేదీన నల్లగొండ, భువనగిరి, మిర్యాలగూడా, సూర్యాపేటలందు ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు.

జిల్లాలోని శాంతిభద్రతలనుగురించి మాట్లాడుతూ కలెక్టర్ యిక్కడి వాతావరణం సంతృప్తికరంగా వున్నదనినల్లగొండ మిర్యాలగూడా ప్రాంతాలందు రెండు సంఘటనలు మాత్రం జరిగాయని వీటిని గమనించి వెంటనే అవసర చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు.

ఇక్కడ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుటకు వీలుగా శాంతి భద్రతలు పరిరక్షించడానికి తగు పోలీసుబందోబస్తు యేర్పాటు చేయబడిందనికొన్నిగ్రామాలలో మొబైల్ పోలీసు యూనిట్లు యేర్పాటు చేయబడ్డాయని ఆయన చెప్పారు.

ఎన్నికలు సాఫీగా జరగడానికి దోహదంచేసే శాంతియుత వాతావరణాన్ని పరిరక్షించవలయుటకై జిల్లా కలెక్టరు ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల సమావేశాన్ని జరిపారు. సమావేశానికి హాజరైన అభ్యర్థులు ఎన్నికలు నిర్విఘ్నంగా నిర్వహించడానికి తోడ్పడగలమని కలెక్టరుకు వాగ్దానం చేశారు, అధికారులు అభ్యర్థులను నమూనా పోలింగు బూతులకు తీసుకువెళ్ళి అక్కడ వారికి "యెలా ఓటుచేయడం" అన్న అంశాన్ని వివరించు చలన చిత్రాన్ని చూపారు.—

యేనుగొండ గ్రామంలో కాంగ్రెసుబహిరంగసభ

(స్వ. వి.)

మహబూబునగర్, ఫిబ్ర 18

మహబూబు నగరం శాలూకాకు చెందిన యేనుగొండ గ్రామములో శ్రీ యస్- చంద్రయ్య (మండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు) అధ్యక్షతన కాంగ్రెసు బహిరంగసభ జరిగినది. యిట్టి సభలో శ్రీ యతులు ముత్యాల్ రావు, బాల్‌కిషన్ ఉపన్యసిస్తూ కాంగ్రెసు చరిత్రను సమీక్షించి తమ ఓట్లను కాంగ్రెసుకే వేయాలని వివరించారు. శ్రీ యస్- చంద్రయ్య మాట్లాడుచు యే దేశములో నయిన యేపార్టీ ప్రభుత్వం అయిన వేర్పడును కాని, స్వతంత్రులు ఎన్నికలలో జయముపొందిన దేశానికి యేమి మేలులేదన్నారు. కాబట్టి ప్రజలు కాంగ్రెసు సంస్థకే తమ ఓటు వేయాలని అభ్యర్థించారు.

గార్లపాడు, అవంగపట్నం గ్రామములలో కాంగ్రెసు బహిరంగ సమావేశాలు జరిగినవి. అందు శ్రీయుతులు టి. కిషన్‌సింగ్ (మండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు) బి- రాఘవేంద్రరావు (శాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు) మాట్లాడుచు. దేశంలో యుండే దారిద్ర్యాన్ని పోగొట్టాలంటే ప్రజలు కష్టించి పనిచేయడం అవసరమన్నారు. ప్రజలందరూ విద్యావంతులయినప్పుడే మనదేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనగలుగుతామని వారు చెప్పారు.

——

గంభీరరావుపేట యువజన మండలి కార్యవర్గం

సిరిసిల్ల, ఫిబ్ర 18

గంభీరరావుపేట యువజనమండలి ఎన్నికలుయీనెల12నవి.యల్.డబ్ల్యు. శ్రీవి.నర్సింలుపర్యవేక్షణలోశ్రీయం హనుమాండ్లుఅధ్యక్షతన జరుపబడినవి. ఈదిగువ పేర్కొనబడిన సభ్యులు కార్యకర్తలుగా ఎన్నికఅయిహృదయపూర్వకముగా తమతమ పదవులను స్వీకరించిరి.

అధ్యక్షులు: శ్రీయుతులు యం. హనుమాండ్లు, ఉపాధ్యక్షులు: యం. రాజేశంగుప్త, కార్యదర్శి: జి. రామకిష్టాగౌడు, కోశాధిపతి: యం. నర్సయ్య గుప్త, సలహాదార్లు: శ్రీయుతులు: జి.హనుమాగౌడు, ఎ. రాధాకిషన్, యం. కృష్ణమూర్తిగుప్త,కె.రాజేశ్వర్రావు,యస్.నారాయణగౌడు.

జగపతి వారి ఆరాధన

గల్లాపెట్టెను దృష్టిలో పెట్టుకుని కూడా- ఉత్తమ కథా చిత్రాన్ని నిర్మించడం అవసరమని నిరూపించడానికి గతశుక్రవారంవిడుదలైన జగపతిపిక్చర్స్‌వారి "ఆరాధన" చక్కని ఉదాహరణ ఈ కథను చిత్రీకరించడానికి కొందరు హేమాహేమీలు తటపటాయించినా- యువ భావుక నిర్మాతలు రంగారావు, రాజేంద్రప్రసాద్‌లు సాహసించినందుకు, గర్వించదగిన ప్రతిఫలం, ప్రతిష్ఠా సాధించే విధంగా వుంది ఈచిత్రం.

మురళీకృష్ణ ఒక పేద యువక డాక్టరు. ఉన్నత పరిశోధనలకుఅతన్ని ఇంగ్లండ్ పంపించడానికి ప్రిన్సిపాల్ అన్ని యేర్పాట్లూ చేశాడు. అంతకు ముందునుంచీ ఒక పావుశారు పుత్రిక "సరళ" అతనికి ఆశ్రయమిచ్చి, ప్రేమించింది. మురళి ఆమెను చెల్లెలుగా భావిస్తున్నానన్నాడు. అప్పుడే అతని హృదయంలో మరొక మెడికల్ విద్యార్థిని "అనూరాధ" పై ప్రేమ ప్రభవించింది అతని హృదయము ఆ ప్రేమ భావాన్ని దాచుకోలేక డైరీలో పాటగా ప్రవహించింది. తనను నిరాకరించినందుకు కినిసిన సరళ, ఆ డైరీలోని పాటను అనూరాధకు పంపి, తోటివారు అవహేళన చేయడానికి కారణమయింది. అనూరాధ, ప్రిన్సిపాల్ కుతీర్యాదులేసింది- ఆయన మురళీ కృష్ణను ఉద్యోగం నుంచితొలగించడమేగాక-లండన్ పంపకుండాకూడా అడ్డుపడ్డాడు- కలలన్నీ కరగిపోయిన కృష్ణ తన గ్రామంవెళ్ళి, శానెలాగైనా లండన్ వెళ్ళేట్టు చేయవలసిందని తండ్రిని కోరాడు- ఆయన ఆ ప్రయోరిలోని జిత్తులమారి పావుశారు లింగరు చిన లింగయ్య దగ్గర అప్పుకు వెళ్ళాడు- ఆయన తన కూతురు లక్ష్మిని- మురళికి చేసుకునే షరతుమీద 20 వేలు యిచ్చాడు- మురళికడక్కిలండన్ వెళుతున్నాడు. అప్పుడుగాని అతని తప్పు లేదని అనూరాధ తెలుసుకోలేదు మురళి మాత్రం ఆమెన్నుమరువక- ఉత్తరము వ్రాశాడు. ఆమె ప్రేమపూర్వకముగా జవాబు వ్రాయ నారంభించింది. అదే సమయంలో ఆమె చిన తండ్రి లింగయ్య, కూతురు లక్ష్మితో సహా వచ్చాడు. లండన్ నుంచి విద్యాధికుడై వచ్చే అల్లునికి తగినట్లుగా లక్ష్మిని తయారు చేయవలసిన బాధ్యత ఆమెదేనన్నాడు. ఆమె వాగ్దానం చేసిన తర్వాతగాని- ఆ చెల్లెలికి కాబోయే భర్త మురళీకృష్ణయే నని గ్రహించలేదు. పులిమీద పుట్రలాగా లక్ష్మి పేరున, తనే అతనికి ఉత్తరాలు వ్రాయవలసివచ్చింది. మురళికి ముఖ్య స్నేహితుడూ, అనూరాధ శ్రేయోభిలాషీ అయిన మరొక డాక్టర్ "సారథి" ఆమెను ఆత్మవంచన చేసుకోవద్దని, మురళిని పరాయివాడిని కానీయవద్దని హెచ్చరించినా ఆమెవాగ్దాన పాలనద్వారా, మురళి మాటకూడా దక్కించాలని తన ప్రేమను త్యాగంజేయ కృషి చేసింది. మురళి స్వదేశానికి వస్తున్నానని ఉత్తరం వ్రాశాడు. కాని పరిశోధనాలయంలో ఒక ప్రమాదము జరిగి అతని చూపు పోయింది. అలాంటి గ్రుడ్డివాడు అల్లుడు కానక్కరలేదని లింగయ్య ఈసడించాడు. అనూరాధయే లక్ష్మి పేరుతో అతనిని ఆహ్వానించి కనిపెట్టుకుని వుండి, మళ్ళీ చూపు రప్పించడానికి తోడ్పడబూనుకుంది. ఈలోగా కంటి వైద్యంలో నైపుణ్యం సంపాదించడానికి విదేశాన్నా వెళ్లిన ప్రిన్సిపాల్, విజయవంతుడై తిరిగి వచ్చాడు. ఆయన ఆపరేషన్ చేసి కృష్ణకు చూపు వచ్చేట్టు చేశారు. తాను కళ్ళు తెరిచేసరికి తానింతకాలం ప్రేమిస్తున్న లక్ష్మియే కనిపించాలని, లక్ష్మిగా మసలుతున్న అనూరాధతో పట్టు వేయించుకున్నాడు. ఆమె లక్ష్మినే మురళికి చూపింది అతడామె తన లక్ష్మి కాదని అనూరాధ కోసం అల్రోశిస్తాడు. సారథి ఆమెనాతకి చేర్చుతాడు. ఈలోగా లక్ష్మికి ఫ్యాషన్లు నేర్పే మిషతో వలలో వేసుకున్న యోగం (లింగయ్య మేనల్లుడే) ఆమెకు వరుడౌతాడు. కథ సుఖాంతం అవుతుంది.

ఈ కథలో ప్రతి అంగుళానా విషమ సమస్యలు, వ్యథలు ఎదురయ్యే యువతి అనూరాధగా సావిత్రి చక్కగా నటించింది. భారతీయ స్త్రీ హృదయాలలోని త్యాగ, సేవా స్వరూపాలను ఆమె నజీవంగా ప్రతిబింబించింది. ముగ్గురు యువతుల మధ్య నలిగిపోయిన హృదయుడు మురళీకృష్ణగా నాగేశ్వరరావు నటన పారం ముట్టింది ముఖ్యంగా చూపు కోల్పోయిన తరువాతి ఘట్టాలలో ఆయన నటన అద్భుతంగా వుంది. ఆత్మ సంయమనం, విశాల దృక్పథం గల తోటి డాక్టర్ సారథిగా జగ్గయ్య బాగా నటించాడు.

గెస్టులుగా నటించిన నాగయ్య (తండ్రి) గుమ్మడి (ప్రిన్సిపాల్) ప్రేక్షకుల హృదయాలపై చెరగని ముద్రలు వేస్తారు- లింగయ్యగా రమణారెడ్డి యోగంగా రేలంగి, లక్ష్మిగా గిరిజ గిలిగింతలుపెట్టే చక్కని హాస్యాన్ని అందించారు- డాక్టర్ శివరామకృష్ణయ్య, డాక్టర్ రాజారావు పాత్రలు చిన్న వైనా కొట్టవచ్చినట్లు కన్పించాయి-రాజశ్రీ రీటా, కె. ఎస్. రెడ్డి, తదితరులను కూడా దర్శకుడు చక్కగా ఉపయోగించుకున్నాడు- ప్రతి పాత్రనూ తగు విధంగా దిద్ది, కథను హృద్యమంగా చిత్రీకరించడంలో వి. మధుసూదనరావు ప్రజ్ఞ ప్రతి అంగుళానా ద్యోతకమయింది-

ఈ చిత్రంతో ఈ దర్శకుడు-మనకు వేళ్ళమీద లెక్కపెట్టగలిగినంత మంది, కూడాలేని ఉత్తమ దర్శకుల శ్రేణిలో చేరారు- అటు విజ్ఞానాన్ని, ఇటు వినోదాన్ని సమపాళంలో మేళవించుతూ, అసలు కథకు ఏకోశానా నంపులు రాకుండా తెరమీద చూపిన వీరు ప్రశంసనీయులు-

రాజేశ్వరరావు సంగీతం, సి.నాగేశ్వరరావు ఛాయాగ్రహణం, కృష్ణారావు కళ, రచయితల మాటలు పాటలు ఉత్తమ స్థాయిలో సర్వజనాకర్షణీయంగా వున్నాయి- "ఆరాధన" ముఖ్య కేంద్రాలలో శతదినోత్సవాలు జరుపుకోడం ఖాయం-

—ఒకి ప్రేక్షకుడు

సమీప ప్రామాణ్య బుద్ధిని అలవరచుకోవాలి

సన్మానసభలో యువతరానికి డాక్టర్ గిడుగు వేంకట సీతాపతి సలహా

(మా విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్ర 18

"ప్రగతిశీల దృక్పథం కలిగి ఉండవలసిన అవశ్యకతతోపాటు మార్పును ఆహ్వానించవలసిన అవసరంతోపాటు దూర ప్రామాణ్య బుద్ధిని వదిలి సమీప ప్రామాణ్య బుద్ధిని అలవరచుకోవాలి" అని డా॥ గిడుగు వేంకట సీతాపతి నిన్న తన సన్మాన సభలో యువతరంవారికి సలహా ఇచ్చారు.

ఏదైనా ప్రమాణం తీసుకోవలసి ఉన్నప్పుడు మా శాస్త్రాలు మా ప్రబంధాలు మా వేదాలు అని వెనుకకు పోయే అలవాటు మనకుంది. అది మారాలి. నిన్న మొన్న వచ్చిన అంశాలను ప్రమాణంగా స్వీకరించే పద్ధతి అలవర్చుకోవాలని ఆయన వివరించారు. మనకు ఉండవలసిన దృక్పథాన్ని వివులీకరిస్తూ డా॥ సీతాపతి ఇలా ఉదాహరించారు:

ఏదైనా విచిత్రాన్ని గుమిగూడి చూస్తున్న జనం వెనుక నిలిచిన వ్యక్తి తన కుమారుని బుజాలపై ఎక్కించుకొని మునిగాళ్ళమీద నిలబడి చూస్తుంటాడు. తనకు కనబడకున్నా తన కుమారుడు చూస్తున్నాడులే అని సంతోషిస్తాడు. అలాగే పిల్లవాడు కూడా తన గొప్పతనంవల్ల కాక తండ్రి బుజంఎక్కి ఉన్నందువల్లనే చూడగలుగుతున్నానని గ్రహిస్తాడు. కాగా ప్రగతిని ఆహ్వానించే తత్వంతోపాటు ప్రాచీనతను అవగాహన చేసుకొని గౌరవించే తత్వంకూడా సమ్మేళన కావాలని డా॥ సీతాపతి సూచించారు.

సన్మాన సంఘంవారు దుశ్శాలువ స్వీకృందవ తాంబూలాదులతో డా॥ సీతాపతిని సన్మానించారు. తొలుత సన్మాన సంఘ కోశాధికారి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం పలికారు. శ్రీ ఎ. సాంబశివరావు నివేదిక చదివారు.

ఆంధ్ర సారస్వత పరిషత్ ఓపెన్ యిర్ థియేటర్ ఆవరణలో నిన్న సాయంత్రం జరిగిన సీతాపతి సన్మాన సభకు శ్రీ రాయప్రోలు సుబ్బారావు అధ్యక్షత వహించారు. లక్షణం ప్రకారం లజ్జాన్ని నిర్ధారించవద్దనీ లజ్జాన్ని ఆధారపరచుకొనే లక్షణం పూర్వం పుట్టిందన్న విషయాన్ని ప్రగతిశీలమైన ప్రస్తుత సాహిత్యానికి కూడా అన్వయించాలనీ ఆయన కోరారు. గ్రాంథికభాషకు వ్యావహారిక భాషకు తెలుగులో ఉన్నంతతేడా మరే భాషలోనూ తనకు కానరాలేదంటూ తెలుగులో రాజులకు పోషకులకు కావలసిన భాషలో రచయితలు గ్రంథాలు వ్రాయవల్సి వచ్చిన కారణాన యీ వైపరీత్యం సంభవించి ఉండవచ్చునని అభిప్రాయం వ్యక్తపరిచారు.

శ్రీమతి నాయని కృష్ణకుమారి తెలుగు చందో రీతులు గ్రంథంలో డా॥ సీతాపతి చేసిన కృషిని వివరించారు. శ్రీ దాశరథి మాట్లాడుతూ జగతి ఎప్పుడూ ప్రగతి శీలమైనదేనీ మారేదే శాశ్వతియం, స్థాణువైనదే అశాశ్వతియమనీ అన్నారు. నన్నయనాటి భాషే నేడుండనక్కరలేదు. భాష పరిణామం చెందుతుంది. అది సగ్గ సత్యం. నేటి భాష ముందేమవుతుందోనని భయపడనక్కరలేదు అన్నారు శ్రీ వడ్లమూడి గోపాల కృష్ణయ్య (ఆంధ్రపత్రికేశ సంపాదకులు) ప్రసంగిస్తూ డా॥ సీతాపతికి సన్మానమంటే వ్యవహారిక భాషోద్యమాన్ని సువ్యవస్థితం చేయడానికి పాటుపడిన పత్రికలకు, ఒక సుస్థిర సత్యానికి సన్మానం చెయ్యడమేనన్న మాట అన్నారు. వాడని నానన చెడని మంచి గంధపు చెక్కతో తయారు చేసిన మాలను శ్రీ గోపాలకృష్ణయ్య డా॥ సీతాపతికి అందజేసి సమర్పించారు. సంగీత సాహిత్యాల అవినాభావ సమ్మేళన సౌందర్యాన్ని గురించి శ్రీ కృత్తివెంటి వెంకట సుబ్బారావు కూడా ప్రసంగించారు.

అనంతరం డా॥ సీతాపతి మనుమరాలు కుమారి గిడుగు విశాలాక్షి నృత్య ప్రదర